# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 2 | సంచిక : 270 | ఎడిటర్ : వి. శ్రీనివాసరావు | పేజీలు :8 | ఆదివారం 18 జనవరి 2026




## రేపు దావోస్‌కు సీఎం చంద్రబాబు

- 4 రోజుల పర్యటనలో భాగంగా 36 కార్యక్రమాల్లో పాల్గొననున్న సీఎం
- ప్రపంచ ఆర్థిక సదస్సులో దిగ్గజ పారిశ్రామికవేత్తలతో భేటీలు

**అమరావతి**

వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు, అధికారుల బందం ఆదివారం దావోస్ బయల్దేరి వెళ్లనుంది. 4 రోజుల పాటు దావోస్‌లో ముఖ్యమంత్రి పర్యటించనున్నారు. 19వ తేదీ నుంచి 22వ తేదీ వరకూ దావోస్‌లో ప్రపంచ ఆర్థిక సదస్సులో వివిధ పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి ముఖాముఖి భేటీలు, కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఆదివారం రాత్రి 8.35 గంటలకు విజయవాడ విమానాశ్రయం నుంచి బయల్దేరి ఢిల్లీ వెళ్లనున్న సీఎం..అక్కడి నుంచి జ్యూరిచ్‌కు వెళ్తారు. ఢిల్లీలో - మిగతా3లో

## ఏపీ క్లీన్‌గ్రీన్ ఎనర్జీ పాలసీ దేశంలోనే

# అత్యుత్తమం




- గ్రీన్ హైడ్రోజన్, అమోనియా ఉత్పత్తికి కాకినాడే కేంద్రం
- విద్యుత్ కొనుగోలు ధరను రూ.1.19 మేర తగ్గించేలా కృషి
- కాకినాడలో ఏఎమ్ గ్రీన్ అమోనియా ప్రాజెక్టు శంకుస్థాపనలో సీఎం చంద్రబాబు

**కాకినాడ**

గ్రీన్ హైడ్రోజన్‌గ్రీన్ అమోనియా ఉత్పత్తికి దేశంలోనే ఆంధ్రప్రదేశ్ కీలకమైన రాష్ట్రంగా అవతరిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమోనియా ప్రాజెక్టును కాకినాడలో ఏర్పాటు చేయటం సంతోషకరమని అన్నారు. ఈ ప్రాజెక్టుతో కాకినాడవైపు ప్రపంచం మొత్తం చూస్తుందని వ్యాఖ్యానించారు. 202930 నాటికి ఏఎమ్ గ్రీన్ ప్రాజెక్టు ప్రపంచంలోనే అత్యుత్తమంగా మారాలని ఆకాంక్షించారు. శనివారం కాకినాడలో గ్రీన్ కో అనుబంధ సంస్థ ఏమ్ గ్రీన్ - మిగతా3లో



## బీహార్‌లో గెలిచాం.. బెంగాల్‌కు సమయం ఆసన్నమైంది

- ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో మమత ప్రభుత్వం విఫలమైందని విమర్శ
- బెంగాల్ ప్రజలు మార్పు కోరుకుంటున్నారన్న నరేంద్ర మోదీ
- కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులను మమతా బెనర్జీ ప్రభుత్వం కొల్లగొడుతోంది



## పురుషులకు ఉచిత సిటీ బస్సు ప్రయాణం...

- ఎన్నికల హామీలను ప్రకటించిన అన్నాడీఎంకే
- ఐదు ఎన్నికల హామీలను ప్రకటించిన పళనిస్వామి
- కుటుంబంలో మహిళా యజమానికి నెలకు రూ. 2 వేలు
- పేదలకు ఇళ్లు కేటాయిస్తామని హామీ



## పెద్దల సభలో ఆ బిల్లు 33 ఏళ్లుగా పెండింగ్..

- ఓ బిల్లు 1992 నుంచి అంటే దాదాపు 33 ఏళ్లుగా పెండింగులో ఉంది.
- ఎగువసభ బులెటిన్ ప్రకారం.. జనాభా నియంత్రణ, చిన్న కుటుంబాలను ప్రోత్సహించేందుకు సంబంధించిన బిల్లు ఇది
- ఎన్నికల్లో పోటీచేసే వారికి ఇద్దరు పిల్లల నిబంధనను పొందుపరిచారు
- ఇద్దరు కన్నా ఎక్కువ పిల్లలు ఉంటే ఎంపీని లేదా ఎమ్మెల్యేని అనర్హులుగా ప్రకటించాలని ఆ బిల్లులో ప్రతిపాదించారు

## పారిశ్రామికవేత్తలకు అండగా

# కూటమి ప్రభుత్వం

- గత ప్రభుత్వం రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడిదారుల్ని బెదిరించింది
- ప్రభుత్వాలు మారినా పాలనా విధానాలు స్థిరంగా ఉండాలి
- కాకినాడలో ఏఎం గ్రీన్ వారి గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టు శంకుస్థాపనలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



**కాకినాడ**

గత ప్రభుత్వం పెట్టుబడిదారులను బెదిరించి రాష్ట్రం నుంచి తరిమేస్తే కూటమి ప్రభుత్వం పారిశ్రామిక వేత్తలకు అండగా ఉంటుందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. శనివారం కాకినాడలోని వాకలపూడిలో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్ తో కలసి ఏఎం గ్రీన్ సంస్థ వారి గ్రీన్ అమ్మోనియాగ్రీన్ హైడ్రోజన్ కాంప్లెక్స్ కు శంకుస్థాపన చేశారు. గ్రీన్ అమ్మోనియా ప్లాంట్ నిర్మాణాన్ని ప్రారంభించారు. అనంతరం ప్లాంట్ నమూనాని పరిశీలించి. యంత్ర పరికరాల పైలాన్ ను ఆవిష్కరించారు. తర్వాత ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వాలు, పార్టీలు మారినా పరిపాలనా పరమైన విధానాలు మాత్రం స్థిరంగా ఉండాలి. గత పాలకులు రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడిదారులను బెదిరించి, కోర్టుకు ఈడ్చి నానా ఇబ్బందులు - మిగతా3లో



### యుద్ధం ముగియలేదు... ఇప్పుడే ప్రారంభమైంది

- ఈ గెలుపు ద్వారా తమను నిర్వీర్యం చేశామని బీజేపీ నేతలు భావిస్తున్నారన్న థాకరే
- బీజేపీ కుట్రలను త్వరలో బయటపెడతామని వ్యాఖ్య
- ముంబైలో శివసేన నుంచి మేయర్‌ను నియమించాలనేది తమ కల అన్న థాకరే
- ముంబై ఓటమి తర్వాత ఠాక్రేల స్పందన..

## వైసీపీకి అమరావతి పాపమే శాపమైంది

- మూడు రాజధానుల పేరుతో జగన్ రెడ్డి ఐదేళ్లు కాలయాపన
- ఒక్క రాజధానినైనా నిర్మించకుండా రాష్ట్రాన్ని అయోమయంలోకి నెట్టారు
- ఇది తుగ్లక్ పాలనకు సమానం
- ప్రపంచ నగరాలన్నీ నదీ తీరాల్లోనే..



**అమరావతి**

రాజధాని అమరావతి అభివృద్ధిపై మంత్రి కొలుసు పార్థసారథి కీలక వ్యాఖ్యలు చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు పిలుపునకు 29వేల మంది రైతులు ముందుకు వచ్చి 33వేల ఎకరాల భూమిని రాజధాని కోసం స్వచ్ఛందంగా ఇచ్చారని, ఇది ప్రపంచంలోనే అరుదైన సంఘటన అని మంత్రి అన్నారు. 2014లో అసెంబ్లీలో అమరావతికి మద్దతిచ్చిన జగన్ రెడ్డి.. 2019 ఎన్నికల ముందు అక్కడే ఇల్లు కట్టుకున్నానని ప్రజలను నమ్మించి, అధికారంలోకి వచ్చాక దానిని నాశనం చేయడం ఘోరమైన నమ్మకద్రోహమని ఆరోపించారు. మూడు - మిగతా3లో

# మొదటిసారి ముంబైలో బీజేపీ పీఠం

**ముంబై :** మూడు దశాబ్దాల తర్వాత ముంబై రాజకీయాల్లో పెను మార్పు వచ్చింది. దేశంలోని అత్యంత ధనిక మున్సిపల్ కార్పొరేషన్ అయిన బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ ఇప్పుడు బీజేపీ పాలనలో ఉంది. మహా యుతి కూటమి మెజారిటీ మార్కును దాటింది. ముంబైలో తొలిసారిగా మేయర్ పదవిని చేపట్టే స్థితికి బీజేపీ చేరుకుంది. మరోవైపు, ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే కూడా తన పనితీరుతో గౌరవాన్ని కాపాడుకున్నారు. మరోవైపు, ఠాక్రే సోదరులకు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది, అయితే అసదుద్దీన్ ఓవైసీ పార్టీ ఎంఐఎం అందరినీ ఆశ్చర్యపరుస్తూ దూసుకుపోయింది. 227 మంది సభ్యులున్న ఃఓఅ సభలో మెజారిటీ సాధించడానికి 114 సీట్లు అవసరం. శుక్రవారం నాడు మహా యుతి ఈ సంఖ్యను దాటగలిగింది. బీజేపీ 89 సీట్లు గెలుచుకోగా, ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన 29 సీట్లు గెలుచుకుంది. ఈ విధంగా, కూటమి స్వల్ప ఆధిక్యాన్ని కలిగి ఉంది, అయితే పెద్ద నిర్ణయాలు తీసుకోవడానికి బీజేపీ షిండే వర్గంపై ఆధారపడవలసి ఉంటుంది.

**బీజేపీకి ముంబై మేయర్ పదవి**

బీజేపీ ఎమ్మెల్యే, అసెంబ్లీ స్పీకర్ రాహుల్ నర్వేకర్ మాట్లాడుతూ ముంబై మేయర్ బీజేపీకి చెందినవారేనని స్పష్టం చేశారు. దీనిపై స్పందించిన ఉపముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, పదవి కంటే ముంబై ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడం తనకు ముఖ్యమని అన్నారు. అయితే, షిండే వర్గం ముఖ్యమైన పదవులను, ముఖ్యంగా స్టాండింగ్ కమిటీని కోరుకునే అవకాశం ఉంది. ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన రాజ్ ఠాక్రే నేతృత్వంలోని ఓఔా కలిసి 71 సీట్లు గెలుచుకున్నాయి. ఉద్ధవ్ వర్గం 65 సీట్లు, ఓఔా 6 సీట్లు గెలుచుకున్నాయి. దాదర్, పరేల్, లాల్‌బాగ్, వర్లీ, శివ్డీ వంటి ముంబైలోని సాంప్రదాయ మరాఠీ ప్రాంతాల్లో ఠాక్రే కుటుంబం పట్టు నిలుపుకుంది. వర్లీలో షిండే వర్గం అభ్యర్థి ఓడిపోయారు. అయితే, థానే, నవీ ముంబై వంటి ప్రాంతాల్లో ఈ కూటమి ప్రభావం చూపించలేకపోయింది. ఎన్నికల ఫలితాల తర్వాత ఏక్‌నాథ్ షిండే బీజేపీకి బలమైన మిత్రుడిగా ఎదిగారు. ఆయన నేతృత్వంలోని శివసేన 29 సీట్లు గెలుచుకోగా, ఠాక్రే వర్గం కంటే తక్కువ సీట్లు వచ్చాయి, కానీ అధికారం తాళం చెవి మాత్రం వారి చేతుల్లోనే ఉన్నట్లు కనిపిస్తోంది. ఇది అజిత్ పవార్ రాజకీయ ప్రాముఖ్యతపై కూడా ప్రశ్నలు లేవనెత్తింది. ఈ ఎన్నికల్లో అసదుద్దీన్ ఓవైసీ పార్టీ ఓఎఓ



అత్యంత ఆశ్చర్యకరమైన పనితీరు కనబరిచింది. పార్టీ తన సీట్లను 2 నుంచి 8కి పెంచుకుంది. మైనారిటీలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఓఎఓ, సమాజ్‌వాదీ పార్టీ, కాంగ్రెస్‌కు భారీ నష్టం కలిగించాయి. ఓవైసీ చేసిన వ్యాఖ్యల ప్రభావం మైనారిటీ ఓట్లపై పడిందని భావిస్తున్నారు. ఈసారి కాంగ్రెస్ మహా వికాస్ అఘాడి నుంచి విడిపోయి ఎన్నికల్లో పోటీ చేసింది. పార్టీ 24 సీట్లు గెలుచుకుంది, ఇది 2017తో పోలిస్తే తక్కువ. కూటమితో సంబంధం లేకుండా ఉండటం ద్వారా ఉత్తర భారతీయ, ముస్లిం ఓట్లను కాపాడుకున్నామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. అయితే, ఎంఐఎం ఆధిక్యం కాంగ్రెస్‌కు కూడా నష్టం కలిగించింది.

**'ట్రిపుల్ ఇంజిన్ ప్రభుత్వం' ప్రభావం**

విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, ఓటర్లు కేంద్రం, రాష్ట్రం, నగరంలో ఒకే పార్టీ ప్రభుత్వం ఉండాలన్న బీజేపీ నినాదానికి మద్దతు ఇచ్చారు. బీజేపీ హిందుత్వ, అభివృద్ధి ఎజెండా ఠాక్రే వర్గం చేస్తున్న మరాఠీ అస్మితా రాజకీయాలపై ప్రభావం చూపింది. బీజేపీకి వివిధ వర్గాల మద్దతు లభించింది.

**యుద్ధం ఇప్పుడే ప్రారంభం**

మహారాష్ట్రలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయంతో తమను నిర్వీర్యం చేశామని భావిస్తున్న బీజేపీ నేతలకు అది ఎప్పటికీ సాధ్యం కాదని శివసేన (యూబీటీ) అధ్యక్షుడు ఉద్ధవ్ థాకరే స్పష్టం చేశారు. యుద్ధం ఇప్పుడే మొదలైందని, ఇది ముగింపు కాదని ఆయన ఉద్ఘాటించారు. బీజేపీ కుట్రలను త్వరలోనే బయటపెడతామని అన్నారు. ముంబైలో శివసేన (యూబీటీ) నుంచి మేయర్‌ను నియమించాలనేది తన కల అని, అదే నెరవేరాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నానని ఆకాంక్షించారు. స్థానిక ఎన్నికల్లో అవకతవకలు జరగడం వల్లే బీజేపీ గెలుపొందిందని ఉద్ధవ్ థాకరే ఆరోపించారు. కుట్రపూరితంగా, అక్రమంగా విజయం సాధించిందని దుయ్యబట్టారు. ముంబైని పూర్తిగా తాకట్టు పెట్టాలని ఆ పార్టీ ప్రయత్నిస్తోందని ఆయన ధ్వజమెత్తారు. ఎన్నికల్లో తమ పార్టీ 64 స్థానాలను కైవసం చేసుకుందని గుర్తు చేశారు. 227 స్థానాలున్న బీఎంసీలో బీజేపీ 89 స్థానాలు, శివసేన (షిండే) 27 స్థానాలు, ఉద్ధవ్ థాకరే నేతృత్వంలోని శివసేన (యూబీటీ) 64 స్థానాల్లో విజయం సాధించాయి.

# పట్టుసాధించిన ఎంఐఎం

**ముంబై:** మహారాష్ట్ర మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ సత్తా చాటింది. ముంబైతోపాటు మరాఠ్వాడా లోని మున్సిపల్ కార్పొరేషన్‌లలో ఎంఐఎం పార్టీ తన ప్రభావం చూపింది. రాష్ట్రంలోని 29 మున్సిపల్ కార్పొరేషన్‌ల కు జరిగిన ఎన్నికల్లో మొత్తం 125 స్థానాలను దక్కించుకుని తన పట్టును పెంచుకుంది. రాష్ట్రంలోని ముస్లిం ఓటర్లు ఎంఐఎంకు పెద్దఎత్తున మద్దతు పలికినట్టు ఫలితాలను బట్టి తెలుస్తోంది. ముస్లిం ఓటర్లు కాంగ్రెస్, ఎన్సీపీలను తిరస్కరించి ఎంఐఎంవైపు మొగ్గుచూపారని తాజా ఎన్నికల ఫలితాలతో స్పష్టమైంది.

**ఛత్రపతి సంభాజీనగర్‌లో హవా**

ఛత్రపతి సంభాజీనగర్ (ఔరంగాబాద్) మున్సిపల్ కార్పొరేషన్‌లో గతంలోకంటే అధికంగా 33 స్థానాలు దక్కించుకుని రెండవ అతిపెద్ద పార్టీగా అవతరించింది. ఇక్కడ కాంగ్రెస్, ఇరు ఎన్సీపీలు, ఇరు శివసేనల కంటే అధిక స్థానాలు దక్కించుకోవడం విశేషం. ముఖ్యంగా ఎంఐఎం ఎంపీ సయ్యద్ ఇంతియాజ్ జలీల్ నేతృత్వంలో జరిగిన ఈ ఎన్నికల్లో మరోసారి ఆయన తన సత్తాను చాటుకున్నారు. ఎన్నికల ప్రచారం సమయంలో ఆయనపై దాడి జరిగింది. దీంతో ఇంతియాజ్ జలీల్ ఈ ఎన్నికలకు మరింత ప్రతిష్ఠాత్మంగా తీసుకుని ప్రచారం చేసి 33 స్థానాలను దక్కించుకున్నారు.

**అమరావతి, నాందేడ్‌లలో..**

మాలేగావ్, నాందేడ్, అమరావతి, ధులే, ముంబై, షోలాపూర్, నాగపూర్, థానే(ముంబ్రా) మున్సిపల్ కార్పొరేషన్‌లలో కూడా ఎంఐఎం తన ప్రభావం చూపింది. ముఖ్యంగా మాలేగావ్‌లో




20 స్థానాలు దక్కించుకోగా నాందేడ్‌లో 15, అమరావతిలో 12, ధులేలో 10 చోట్ల విజయం సాధించింది. ముంబైలో 8, షోలాపూర్‌లో 8, నాగపూర్‌లో 6, థానేలో 5 స్థానాల్లో గెలిచింది. అకోలా (3), జాల్నా (2), అహ్మద్‌నగర్ (2) లలో ఉనికిని చాటుకుకుంది. చంద్రాపూర్‌లో మొట్టమొదటి సారిగా ఒక్కస్థానం దక్కించుకుని బోణి కొట్టింది.

**మహారాష్ట్ర ప్రజలకు ఒవైసీ ధన్యవాదాలు**

మహారాష్ట్ర మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో తమ పార్టీకి చెందిన 125 మంది కార్పొరేటర్లు విజయం సాధించారని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ తెలిపారు. తమ పార్టీకి ఓటు వేసిన మహారాష్ట్ర ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తమ పార్టీ కార్పొరేటర్లు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తారని అన్నారు. "మా కార్పొరేటర్లందరూ ప్రజల మధ్యే ఉండి, మీ వార్డులలో అభివృద్ధి పనులు చేపట్టాలని నేను గట్టిగా కోరుతున్నాన"ని ఎక్స్‌లో పేర్కొన్నారు.

# రోడ్లను కమ్మేసిన పొగమంచు..
# ప్రమాదాల్లో ఏడుగురి మృతి

ఉత్తరప్రదేశ్‌ని పొగమంచు అతలాకుతలం చేస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా పొగమంచు తీవ్రంగా ఉండడంతో రోడ్డుపై ఏమి కనిపించక వాహనాలు ఎక్కడికక్కడ ఢీకొన్నాయి. దీంతో దాదాపు 7మంది ప్రాణాలు కోల్పోగా పెద్దఎత్తున ప్రజలు గాయపడ్డట్లు తెలుస్తోంది. ఉత్తర భారతాన్ని పొగమంచు కమ్మేసింది. శీతాకాలం కావడంతో దట్టమైన పొగమంచు రోడ్లపై అలుముకుంది. దీంతో ఉత్తరప్రదేశ్‌లోని 15 జిల్లాల్లో 40కి పైగా రోడ్డు ప్రమాదాలు జరిగినట్లు అధికారులు తెలిపారు. వాహనాలు ఢీకోనడంతో వేరువేరు ప్రమాద ఘటనల్లో ఏడుగురు మృతిచెందగా 50 మందికి పైగా గాయాలైనట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో 100కు పైగా రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా జమ్మూకశ్మీర్‌లో అత్యంత కఠినమైన చలికాలం చిల్లైకలాన్ కొనసాగుతుంది. దీంతో కశ్మీర్ అంతటా ఉష్ణోగ్రతలు మైనస్ డిగ్రీల్లోకి వెళ్లాయి. అత్యధికంగా షోపియాన్ ప్రాంతంలో -5.6 డిగ్రీలు, శ్రీనగర్ -4 డిగ్రీలు, గుల్మార్గ్ -4.2 డిగ్రీలు, సోనామార్గ్ -2.9, పహల్గామ్ -2.6 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు అక్కడి అధికారులు పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌లో చలికాలం అత్యంత ఎక్కువగా ఉండే కాలాన్ని చిల్లైకలాన్ అంటారు. ఇది డిసెంబర్ 21న ప్రారంభమై జనవరి 30 వరకూ ఉంటుంది. ఈ సమయంలో ఉష్ణోగ్రతలు మైనస్ డిగ్రీలలోకి వెళతాయి.



## బీహార్‌లో గెలిచాం..
## బెంగాల్‌కు సమయం ఆసన్నమైంది



బీహార్‌లో ఎన్డీయే విజయం సాధించిందని, ఇక పశ్చిమ బెంగాల్‌కు సమయం ఆసన్నమైందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. బెంగాల్ పర్యటనలో భాగంగా మాల్దాలో జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో మమతా బెనర్జీ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులను మమతా బెనర్జీ ప్రభుత్వం కొల్లగొడుతోందని మోదీ ఆరోపించారు. తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి హింస, బుజ్జగింపు రాజకీయాలు కావాలని ఆయన విమర్శించారు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఆయన నొక్కి చెప్పారు. రాష్ట్రానికి అసలైన సవాల్ చొరబాటుదారులేనని మోదీ పేర్కొన్నారు. చొరబాట్లను అరికట్టడంలో తృణమూల్ ప్రభుత్వం విఫలమైందని ఆయన దుయ్యబట్టారు. మాల్దా, ముర్షిదాబాద్ వంటి ప్రాంతాల్లో అల్లర్లు చెలరేగడానికి చొరబాట్లే కారణమని ఆయన ఆరోపించారు. బెంగాల్ రాష్ట్రానికి వరద సహాయ నిధులను కేంద్రం 40 సార్లు అందించినా, ఆ నిధులు అసలైన లబ్ధిదారులకు చేరలేదని ప్రధానమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. బెంగాల్ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని, అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యమిచ్చే బీజేపీ ప్రభుత్వం ఇక్కడ అధికారంలోకి రావాలని ఆకాంక్షిస్తున్నారని ఆయన అన్నారు.

## పెద్దల సభలో ఆ బిల్లు 33 ఏళ్లుగా పెండింగ్..

రాజ్యసభలో ప్రస్తుతం 19 బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్లు తాజా నివేదిక ఒకటి వెల్లడించింది. ఇందులో ఓ బిల్లు 1992 నుంచి అంటే దాదాపు 33 ఏళ్లుగా పెండింగులో ఉంది. ఎగువసభ బులెటిన్ ప్రకారం.. జనాభా నియంత్రణ, చిన్న కుటుంబాలను ప్రోత్సహించేందుకు సంబంధించిన బిల్లు ఇది. ఎన్నికల్లో పోటీచేసే వారికి ఇద్దరు పిల్లల నిబంధనను పొందుపరిచారు. ఇద్దరు కన్నా ఎక్కువ పిల్లలు ఉంటే ఎంపీని లేదా ఎమ్మెల్యేని అనర్హులుగా ప్రకటించాలని ఆ బిల్లులో ప్రతిపాదించారు. 1997 నాటి ఢిల్లీ అద్దెల (సవరణ) బిల్లు కూడా సుదీర్ఘకాలంగా పెండింగులోనే ఉంది. ఈ బిల్లుపై పలు భాగస్వామ్య పక్షాల నుంచి వ్యతిరేకత రావడంతో ముందుకు కదల్లేదు. నాణ్యమైన విత్తనాల అమ్మకం, వీటి ఎగుమతి, దిగుమతులకు సంబంధిన సీడ్స్ బిల్లు 2004 నుంచి పెండింగులోనే ఉంది. అంతర్రాష్ట్ర వలస కార్మికులకు సంబంధించిన ఓ బిల్లు 2011 నుంచి ఆమోదానికి నోచుకోలేదు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కార్మికశాఖ మంత్రిగా ఉన్నప్పుడు దీనిని ప్రవేశపెట్టారు. వీటితోపాటు భవన నిర్మాణ కార్మికుల బిల్లు, ఉపాధి కల్పన కార్యాలయాల బిల్లు సహా పలు బిల్లులు సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్నాయి. లోక్‌సభ రద్దైనప్పుడు పెండింగ్ బిల్లుల గడువు తీరిపోతుంది. వాటిని మళ్లీ ప్రవేశపెట్టాల్సి ఉంటుంది. కానీ రాజ్యసభ శాశ్వత సభ కాబట్టి ఎప్పటికీ రద్దు కాదు. బిల్లులు సజీవంగా ఉంటాయి.

## పురుషులకు ఉచిత సిటీ బస్సు ప్రయాణం



తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల సమరానికి అన్నాడీఎంకే ఇప్పటికే సన్నాహాలు ప్రారంభించింది. పార్టీ వ్యవస్థాపకుడు ఎంజీ రామచంద్రన్ 109వ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన పార్టీ ప్రధాన కార్యదర్శి పళనిస్వామి... ఐదు ప్రధాన హామీలను ప్రకటించారు. వీటిలో పురుషులకు ఉచిత సిటీ బస్సు ప్రయాణం, ప్రతి కుటుంబ మహిళకు నెలకు రూ. 2,000 జమ చేసే 'మగళీర్ కులవిళక్కు' పథకం, గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్లు మరియు పట్టణాల్లో అపార్ట్ మెంట్ల పంపిణీ, ఎస్సీ జంటలకు ప్రత్యేక ఇళ్ల స్థలాల కేటాయింపు, అలాగే 5 లక్షల మహిళలకు ద్విచక్ర వాహనాల కొరకు రూ. 25,000 సబ్సిడీగా 'అమ్మ టూ వీలర్ స్కీమ్' ఉన్నాయి. గత ఎన్నికల సమయంలో తాము ఇచ్చిన హామీలను డీఎంకే కాపీ కొట్టిందని పళనిస్వామి విమర్శించారు. గతంలో తమ ప్రభుత్వం ఉన్నప్పుడు ఆర్థిక వ్యవస్థను సమర్థవంతంగా నడిపినట్లు చెప్పారు. కరోనా సమయంలో కూడా ప్రజలకు అన్ని పథకాలను సక్రమంగా అందించామని తెలిపారు.

## యుద్ధం ముగియలేదు... ఇప్పుడే ప్రారంభమైంది



మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికలు ఫలితాలు వచ్చాయి. అధికార మహాయుతి కూటమి పురపాలక సంస్థ ఎన్నికలలో ప్రభంజనం సృష్టించింది. 25 ఏళ్లకు పైగా ముంబైని శాసించిన ఠాక్రే కుటుంబానికి ఈ సారి ముంబై పీఠం కోల్పోవాల్సి వచ్చింది. అయితే దీనిపై శివసేన (ఠాక్రే) అధ్యక్షుడు ఉద్ధవ్ ఠాక్రే స్పందించారు. పదవిలో లేకపోయినా మరాఠా ప్రజలకు శివసేన ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. దివంగత నేత బాలసాహెబ్ ఠాక్రే స్థాపించిన శివసేన పార్టీ ఒకప్పుడు మహారాష్ట్ర రాజకీయాలను శాసించింది. మరాఠా సంస్కృతి, భాష స్థానికతే ప్రధాన ఎజెండాగా ఆ పార్టీ రాజకీయాలు జరిపింది. అయితే ఎన్నోసార్లు కూటమి ప్రభుత్వంలో ప్రముఖ పాత్ర వహించిన శివసేన ముంబై మున్సిపల్ ఎన్నికల్లో మాత్రం తిరుగులేని అధిపత్యాన్ని కనబరిచేది. గత 25 ఏళ్లుగా ముంబై మేయర్ పీఠం శివసేన( ఠాక్రే) వర్గానిదే అంటే ఆ ప్రాంతంలో ఠాక్రేలు ఎంత ప్రభావం చూపగలరో చెప్పవచ్చు. అయితే నిన్న( శుక్రవారం) జరిగిన ముంబై మున్సిపల్ ఎన్నికల్లో మహాయుతి కూటమి స్పష్టమైన అధిపత్యం కనబరిచి ముంబై పీఠం కైవసం చేసుకుంది. ఈ నేపథ్యంలో శివసేన ఠాక్రే సోదరులు ఓటమి తర్వాత తొలిసారిగా స్పందించారు. దివంగత నేత బాలాసాహెబ్ ఠాక్రేతో ఫోటోతో కూడిన లేఖను ఉద్ధవ్ ఠాక్రే పోస్టే చేశారు." చేసే పోరాటం ముగియలేదు. మరాఠీలకు వారు కోరుకున్న విధంగా గౌరవం లభించేంత వరకూ ఇది ముగియదు" అని అన్నారు. ఎంఎన్ఎస్ చీఫ్ రాజ్ ఠాక్రే స్పందిస్తూ "ప్రస్తుతం అధికారంలో ఉన్న శక్తులు మరాఠా ప్రజలను వేదించడానికి లభించే ఒక్క అవకాశాన్ని కూడా వదలరు. కనుక మనమంతా అప్రమత్తంగా ఉండాలి. ఎన్నికలు వచ్చిపోతుంటాయి. కానీ మనం మరాఠా ప్రజలకోసం ఉన్న సంగతి మర్చిపోకూడదు. మరాఠా ప్రజలకు వ్యతిరేకంగా ఏదైనా జరిగితే తమ పార్టీ కార్పొరేటర్లు వారిని మోకాళ్ల మీద నిలబడేలా చేస్తారు" అని లేఖ విడుదల చేశారు. కాగా మహారాష్ట్రలో 29 కార్పొరేషన్లకు జరిగిన ఎన్నికల్లో 25 చోట్ల మహాయుతి కూటమి విజయాన్ని సాధించింది. అక్కడ మెత్తం 227 కౌన్సిల్ స్థానాలుండగా మ్యాజిక్ ఫిగర్ 114 అయితే బీజైపీకి 89 స్థానాలు రాగా శివసేన (శిండే) 29 వార్డులు సాధించింది.

# మామిడి తోటల రైతులు తగు జాగ్రత్తలు పాటించాలి

:- ఆత్మకూరు హార్టికల్చర్ అధికారిణి- కె.చందన

పాములపాడు, మండల రిపోర్టర్ - జి.సాయి కృష్ణ (శుభోదయం న్యూస్):

మామిడి తోటల రైతులు జాగ్రత్తలు పాటించాలని ఆత్మకూరు మండల హార్టికల్చర్ అధికారి కె.చందన శనివారం తెలిపారు. ఈ సందర్భంగా హార్టికల్చర్ అధికారిణి కె.చందన మాట్లాడుతూ.. మామిడి పూత ఈ సంవత్సరం ఆలస్యంగా రావడం కనిపిస్తోందన్నారు. ఇది ప్రధానంగా వాతావరణ మార్పులు, తీవ్రమైన చలి రాత్రులు, రాత్రి–పగలు ఉష్ణోగ్రతల మధ్య తీవ్రమైన తేడాలు, అకాల వర్షాలు వల్ల జరుగుతోందన్నారు. దీంతో పూత ఆలస్యమవుతుంది, కొన్ని చోట్ల పూత నల్లబడి రాలిపోతోందన్నారు. దిగుబడి తగ్గే అవకాశం ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో మామిడి రైతులు తీసుకోవాల్సిన ముఖ్యమైన సలహాలు– తక్షణ చర్యలు (పూత ఆలస్యమైన తోటల్లో పూలమొగ్గలను ఉత్తేజపరచడానికి) సూక్ష్మ పోషకాల పిచికారీ: జింక్ (జడ్ఎన్) + బోరాన్ (బోరాన్) మిశ్రమాన్ని చెట్లపై పిచికారీ చేయాలి. బోరాక్స్ పౌడిని 1 లీటరు నీటికి 2 గ్రాములు కలిపి పూత మొగ్గలు బయటకు రాకముందే స్ప్రే చేయండి. ఇది పూత రావడానికి, పిందెలు రాలకుండా ఉండటానికి సహాయపడుతుందన్నారు. 13–0–45 5జి/లీటర్ + ఫార్ములా 4, 5జి/లీటర్ చొప్పున పిచికారీ చేయడం ద్వారా మిగిలిన పూత బయటికి రావడానికి సహాయపడుతుందన్నారు. పూత ఎక్కువగా రాలుతుంటే ప్లానోఫిక్స్ జాగ్రత్తగా, సరిగ్గా 5 ఎంఎల్/ 20 లీటర్ నీటికి చొప్పున పిచికారి చెయ్యాలన్నారు.పూత, పిందె దశలో పొగమంచు, అధిక తేమ వల్ల ఆకుపచ్చ తెగులు (అంత్రాక్నోస్), పూతమాడు (పోడేరీ మిల్డ్యూ), నల్లమచ్చ వంటివి ఎక్కువగా వస్తాయి. నీటిలో కరిగే గంధకం (సల్ఫర్) 3 గ్రాములు 1 లీటరు నీటికి కలిపి పూతకు ముందు, పూత తర్వాత, పిందె దశలో పిచికారీ చేయాలని తెలిపారు. తేనె మంచు పురుగులు, తామర పురుగులు ఎక్కువగా ఉన్నట్లయితే బుప్రొఫెజిన్ 1. 65ఎంఎల్/ లీటర్ లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.5ఎంఎల్ / లీటర్ లేదా థయోమిథాక్సామ్ 40జి/ ఎకరా వంటివి పిచికారీ చేయాలన్నారు. నీటి యాజమాన్యం & ఎరువులు పూత వచ్చిన తర్వాత డ్రిప్ ద్వారా లేదా తేలికగా నీరు ఇవ్వాలని, నీటి ఎద్దడి రాకుండా చూడాలన్నారు.యూరియా 1/2 కెజీ+ పొటాష్ 1/4 కేజీ ఒక చెట్టుకు చొప్పున వేసుకుంటే కాయ ఎదుగుదల బాగుంటుందన్నారు.



**ఇతర ముఖ్య జాగ్రత్తలు:**

పూత, పిందె దశలలో ఉన్నప్పుడు దున్నడం చేయకూడదు, కలుపు మందులు కొట్టరాదన్నారు. ఇప్పుడు పూత ఆలస్యమైనా, సరైన జాగ్రత్తలతో మంచి పిందె, కాయలు వచ్చే అవకాశం ఉంది. అలాగే వచ్చిన పూత, పిందెలను జాగ్రత్తగా కాపాడుకోవడం ద్వారా మంచి మార్కెట్ ధరలను పొందవచ్చు అన్నారు. పిందె దశలలో మామిడి పండ్లకు కవర్లు తొడగడం ద్వారా మంచి నాణ్యత, ధర లభిస్తాయి మరియు చీడ పీడల నుండి రక్షణ లభిస్తుందన్నారు. పండ్లు కోతకు వచ్చే సమయంలో పండు ఈగ చాలా నష్టం చేస్తుంది. నివారణకు లింగాకర్షక బుట్టలను ఎకరాకు 8–10 వాడాలన్నారు.పండ్ల కవర్లకు ఉద్యాన శాఖ ద్వారా హెక్టారుకు రూ.25,000/– సబ్సిడీ పొందవచ్చుని. కాయలను మార్కెట్ చేస్కుకోవడానికి ప్లాస్టిక్ క్రేట్లు (టమాటో బాక్సులు) సబ్సిడీ లో రూ.120/– కి లభిస్తాయని తెలిపారు.


# రేపు దావోస్‌కు సీఎం చంద్రబాబు

-మొదటిపేజీ తరువాయి

19 తేదీన రాత్రి 01.45 గంటలకు బయల్దేరి ఉదయం జ్యూరిచ్ విమానాశ్రయానికి చేరుకుంటారు. జ్యూరిచ్‌లోని హిల్టన్ హోటల్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబుతో స్విట్జర్లాండ్ భారతీయ రాయబారి మదుల్ కుమార్ మర్యాదపూర్వకంగా భేటీ అవుతారు. అనంతరం ఎరోస్ ఇన్నోవేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ కిషోర్ లుల్లా, సహ అధ్యక్షులు రిధిమా లుల్లా, స్వనీత్ సింగ్‌లు కూడా ముఖ్యమంత్రితో సమావేశం అవుతారు. అనంతరం భారత ఎంబసీ ఆధ్వర్యంలో జ్యూరిచ్‌లోని హిల్టన్ హోటల్‌లో ఏర్పాటు చేసిన తెలుగు డయాస్పోరా కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరుకానున్నారు. మొత్తం 20 దేశాల నుంచి వచ్చే ఎన్ఆర్‌టీలతో నిర్వహించే తెలుగు డయాస్పోరా కార్యక్రమంలో పాల్గొని తెలుగు ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించనున్నారు. అనంతరం సీఎం చంద్రబాబు జ్యూరిచ్ నుంచి రోడ్డు మార్గాన దావోస్ వెళ్తారు. దావోస్‌లో తొలిరోజు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఆర్థిక, పర్యాటక విభాగాల మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రితో వివిధ దేశాల మధ్య జరిగే సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. అనంతరం టాటాసన్స్ ఛైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌తో కలిసి ముఖ్యమంత్రితో భేటీ కానున్నారు. సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ కూడా దావోస్ వేదికగా సీఎంతో సమావేశం అవుతారు. విదేశీ మీడియా సంస్థ పొలిటికోకు ముఖ్యమంత్రి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇవ్వనున్నారు. దావోస్ రెండో రోజు పర్యటనలో భాగంగా హోటల్ మోరోసాని ప్రొమెనేడ్‌లో ఇండియా ఎట్ సెంటర్ జియోగ్రఫీ గ్రోత్ ఏపీ అడ్వాంటేజ్ పేరిట సీఐఐ నిర్వహిస్తున్న బ్రేక్ ఫాస్ట్ సెషన్‌లో ముఖ్యమంత్రి పాల్గొననున్నారు. అనంతరం భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇండియా లాంజ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరవుతారు. అనంతరం దిగ్గజ ఐటీ సంస్థ ఐబీఎం ఛైర్మన్ సీఈఓ అరవింద్ కృష్ణతో ముఖ్యమంత్రి భేటీ అవుతారు. మూడో రోజు వరల్డ్ ఎకనామిక్ ఫోరం కాంగ్రెస్ సెంటర్‌లో జరిగే పారిశ్రామిక పురోగతి అంశంపై నిర్వహించే సెషన్‌లో ముఖ్యమంత్రి పాల్గొంటారు. హొరైసిస్ ఛైర్మన్ ఫ్రాంక్ రిచర్ తో భేటీ కానున్నారు. తమారా హాస్పిటాలిటీ సంస్థ ఫౌండర్ సష్టి శిబులాల్, ఆ సంస్థ సీఓఓ కుష్బు అవస్థి, కాలిబో ఏఐ అకాడెమీ సీఈఓ రాజ్ వట్టికుట్టి, స్కాట్ శాండ్స్ఫెర్ లు సమావేశం ముఖ్యమంత్రితో చర్చలు జరుపుతారు. అనంతరం ఏపీ సీఎన్ఎఫ్ నిర్వహించే హీలింగ్ ప్లానెట్ త్రో రీజెనరేటివ్ ఫుడ్ సిస్టమ్స్ పేరిట జరిగే చర్చా కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరుకానున్నారు. ఆ తర్వాత ట్రిలియన్ డాలర్ పైవోట్ రీరైటింగ్ మార్కెట్ సిగ్నల్స్ ఫర్ నేచర్ పాజిటివ్ గ్రోత్ అనే అంశంపై చర్చా కార్యక్రమంలోనూ సీఎం పాల్గొంటారు. బ్లూమ్ బెర్గ్ సంస్థ నిర్వహించనున్న ట్రిలియన్స్ ఆఫ్ డాలర్స్ ఏఐ మూమెంట్ ట్రాన్సాఫార్మింగ్ గ్లోబల్ ఎకానమీ సెషన్ లో ముఖ్య వక్తగా ప్రసంగించనున్నారు. ఏపీ లాంజ్ లో నిర్వహించే బిల్డింగ్ ఇండియా ఇన్ఫ్రా స్ట్రక్చర్ కార్యక్రమంలో కేంద్ర మంత్రులతో కలిసి సీఎం హాజరు అవుతారు. సీఎన్బీసీ ఇంటర్నేషనల్ సహా వివిధ అంతర్జాతీయ మీడియా సంస్థలకు ఇంటర్వ్యూలు ఇస్తారు. పర్యటన తొలి రోజున జ్యూరిచ్‌లో తెలుగు డయాస్పోరా మీటింగ్‌లో పాల్గొంటారు. జనవరి 22 తేదీన దావోస్ నుంచి జ్యూరిచ్ కు చేరుకుని స్విడ్జర్లాండ్ కాలమానం ప్రకారం 2.35 గంటలకు స్వదేశానికి బయల్దేరి రానున్నారు. 23వ తేదీ ఉదయం 8.25 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు హైదరాబాద్ చేరుకోనున్నారు.

# ఏపీలో నీళ్ల రాజకీయం...

**విజయవాడ :** తెలుగు రాష్ట్రాల్లో ప్రతిపక్షాలు నీళ్ల రాజకీయాన్ని నమ్ముకున్నాయి. అయితే రెండు రాష్ట్రాల్లో చంద్రబాబును సాకుగా చూపి ఉద్యమాలకు శ్రీకారం చుడుతున్నాయి. చంద్రబాబుతో రాజీ పడి తెలంగాణ ప్రయోజనాలను గాలికి వదిలేసారని రేవంత్ పై మండిపడుతున్నారు గులాబీ పార్టీ నేతలు. తెలంగాణ సీఎం రేవంత్ తో రహస్య ఒప్పందం చేసుకొని ఏపీ ప్రయోజనాలను చంద్రబాబు దెబ్బతీస్తున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని ఏపీ సీఎం చంద్రబాబుతో మాట్లాడించి ఆపించానని తెలంగాణ అసెంబ్లీలో సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు. అప్పటి నుంచి రచ్చ ప్రారంభం అయ్యింది. అయితే అది ముందుగానే నిలిచిపోయిందని.. రేవంత్ చెప్పిన దాంట్లో ఎంత మాత్రం నిజం లేదని గులాబీ పార్టీ నేతలు చెబుతున్నారు. తద్వారా జగన్మోహన్ రెడ్డి హయాంలో తామే ఆ పనులు ఆపించామని వారు చెప్పుకొస్తున్నారు. అయితే ఏపీలో వైసీపీ నేతలు మాత్రం తెలంగాణతో రాజీపడి రాయలసీమకు చంద్రబాబు ద్రోహం చేస్తున్నారని ఉద్యమ బాట పట్టేందుకు సిద్ధపడుతున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని నిర్మించాలని జగన్ ఆలోచన చేశారు. తన పార్టీకి ఆయువుపట్టుగా భావించే రాయలసీమకు ప్రయోజనం కల్పించాలన్నది జగన్ టార్గెట్. కృష్ణా నదిపై ఎత్తిపోతల పథకాన్ని నిర్మించి రాయలసీమతో పాటు నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు సాగునీరు అందించాలన్నది లక్ష్యం. అయితే సరిహద్దు జలాలకు సంబంధించిన నీటి వినియోగం కాబట్టి కచ్చితంగా అనుమతులు తీసుకోవాలి. అలా అనుమతులు తీసుకున్న తర్వాత ఈ భారీ ప్రాజెక్టు పనులు ప్రారంభించాలి. కానీ జగన్మోహన్ రెడ్డి ఆ పని చేయలేదు. తద్వారా ప్రాజెక్టు పై ఆయనకు ఉన్న చిత్తశుద్ధి అర్థం అవుతోంది. అయితే అప్పటికే తెలంగాణలో కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. కొన్ని రకాల అభ్యంతరాలు తెలంగాణ నుంచి వచ్చాయి. ఈ నేపథ్యంలో కేంద్రం అనుమతులు ఇవ్వకపోవడంతో ఈ ప్రాజెక్టు నిలిచిపోయింది 2020లో. కేవలం ఈ ప్రాంత సెంటిమెంట్తో కూడుకున్న పని కావడంతో జగన్మోహన్ రెడ్డి ఆ ప్రాజెక్టును తెరపైకి తెచ్చారు. అనుమతులు లేకుండా ప్రాజెక్టు కట్టడం సులువు కాదు. ఆ విషయం తెలిసి కూడా జగన్మోహన్ రెడ్డి ఆ ప్రయత్నం చేశారు అంటే దాని వెనుక ఉన్న పరమార్థం ఇట్టే తెలిసిపోతోంది.మొన్నటికి మొన్న బనకచర్ల ప్రాజెక్ట కోసం ఆలోచన చేశారు చంద్రబాబు. రాయలసీమ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకు ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని భావించారు. కేవలం సముద్రంలో కలిసిపోతున్న నదీ జలాలను తరలించడం ద్వారా రాయలసీమలో సాగునీటి కొరత లేకుండా చేయవచ్చని భావించారు. అయితే దీనికి తెలంగాణ సమాజం నుంచి అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి. అదే సమయంలో ఏపీలోని మిగతా రాజకీయ పక్షాల సహకారం కూటమి ప్రభుత్వానికి కరువైంది. కనీసం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నోరు తెరవలేదు. కానీ బనకచర్ల ప్రాజెక్టు విషయంలో తెలంగాణలోని కాంగ్రెస్తో పాటు గులాబీ పార్టీ నేతలు సైతం విమర్శలు చేశారు. కానీ ఏపీకి మద్దతుగా ఈ ప్రాజెక్టు కావాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కనీసం కోరలేదు. అప్పట్లో కూడా రాయలసీమ ఎత్తిపోతల పథకం విషయంలో కనీస ప్రస్తావన లేదు. ఎప్పుడైతే తెలంగాణ సీఎం రేవంత్ చంద్రబాబు తో మాట్లాడి ఎత్తిపోతల పథకాన్ని ఆపించానని చెప్పడంతో.. దీనిని ఒక రాజకీయ అంశంగా మార్చేసింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ.మాజీమంత్రి కీలక ప్రకటన.. రాయలసీమ జల ప్రయోజనాల కోసం ఇప్పుడు వైసీపీ ఉద్యమ బాట పట్టాలని నిర్ణయించింది. అవసరం అనుకుంటే పాదయాత్ర చేస్తామని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ప్రకటన చేశారు అంటే.. ఈ అంశాన్ని రాజకీయంగా వాడుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. తాము ప్రారంభించిన ప్రాజెక్టు నిలిచిపోవడం నిజం. వాటి అనుమతుల విషయంలో నిబంధనలు పాటించకపోవడం వాస్తవం. కానీ ఈ ప్రాజెక్టు చంద్రబాబు వల్లే నిలిచిపోయిందని చెబుతూ ఇప్పుడు వైసిపి నీళ్ల రాజకీయాలకు శ్రీకారం చుడుతుండడం మాత్రం గమనార్హం. అయితే మరోసారి ప్రజలకు ఈ విషయంలో వాస్తవాలు తెలిస్తే మాత్రం ఆ పార్టీకి ఇబ్బందికరమే.



## తుంగభద్ర కాలవలో వారం రోజులు పాటు వలలు ప్రారంభం

బాపట్ల(శుభోదయం న్యూస్):

జిల్లా కర్లపాలెం మండలం బుద్ధం గ్రామ పరిధిలో వారం రోజులు పాటు తుంగభద్ర కాలంలో చాపలు వలలు ప్రారంభం అవుతుందని యానాది కుల సంఘ నాయకులు ఏకశిరి నరసింహారావు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వారంలో ఒక పండుగ వాతావరణం ఎలా తుంగభద్ర కాలంలో వలలాగడం మాకు పాడిపంటలతో సమానం అన్నారు, ఈ వారం రోజులపాటు చాపలు తుంగభద్ర కాడ భారీగా దొరుకునని తెలియపరిచారు,



## ఏపీ క్లీన్‌గ్రీన్ ఎనర్జీ పాలసీ దేశంలోనే అత్యుత్తమం

-మొదటిపేజీ తరువాయి




ఏర్పాటు చేస్తోన్న గ్రీన్ అమోనియా ప్లాంటుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన ప్లాంట్ నమూనాను పరిశీలించారు. 495 ఎకరాల్లో, 2 బిలియన్ డాలర్ల పెట్టుబడితో ఏర్పాటు చేస్తోన్న ఈ ప్లాంట్ పూర్తైతే ఏడాదికి 1.5 మిలియన్ మెట్రిక్ టన్నుల అమోనియా ఉత్పత్తి కానుందని సంస్థ ప్రతినిధులు వివరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. 30 లక్షల మందికిపైగా ఆంధ్రప్రదేశ్‌లోని తమ స్వస్థలాలకు వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు వచ్చారు. హైదరాబాద్ నుంచి 3 లక్షల వాహనాల్లో పండగ కోసం ఏపీకి వచ్చారు. సంక్రాంతి వేడుకల్లో భాగంగా జగ్గన్నతోట ప్రభల తీర్థం ఉత్సవాలు అత్యద్భుతంగా నిర్వహించారు. ఇదే సమయంలో ఏఎం గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమోనియా ప్రాజెక్టు నిర్మాణ పనులు ప్రారంభించిన ప్రమోటర్లకు అభినందనలు. గత ఏడాది గ్రీన్ అమోనియా ప్రాజెక్టు ఏర్పాటుకు అనుమతి ఇచ్చాం. సరిగ్గా ఏడాదిలో కార్యరూపం దాల్చింది. 2027 జూన్ కల్లా గ్రీన్ అమోనియా ఉత్పత్తి ప్రారంభం అవుతుంది. చరిత్ర తిరగ రాయటం తెలుగువాళ్ల వల్లే సాధ్యం అవుతుంది. కాకినాడ నుంచి జర్మనీకి గ్రీన్ అమోనియా సరఫరా అవుతుంది. గతంలో గ్రే అమోనియా తయారీని నాగార్జునా ఫెర్టిలైజర్స్ చేపట్టింది. ఇప్పుడు అదే ప్రాంతంలో గ్రీన్ అమోనియా తయారు చేసి పర్యావరణహిత ఉత్పత్తులు తయారవుతాయి. పర్యావరణ సమతుల్యత సాధించటమే ప్రస్తుతం ఉన్న లక్ష్యం. అందుకు అనుగుణంగా ప్రణాళికలు జరుగుతున్నాయి' అని సీఎం అన్నారు. 'కాకినాడలోనే 2 గిగావాట్ల సామర్థ్యం ఉన్న ఎలక్ట్రోలైజర్స్ తయారీకి ఏఎమ్ గ్రీన్ నిర్ణయించటం అభినందనీయం. ఏపీ క్లీన్, గ్రీన్ ఇంటిగ్రేటెడ్ ఎనర్జీ పాలసీ2024 దేశంలోనే అత్యుత్తమంగా ఉంది. పారిశ్రామిక రంగానికి అనుకూలమైన విధానాల ద్వారా పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకురావటమే మా ప్రభుత్వ లక్ష్యం. ఒక్క నిమిషం కూడా ఆలస్యం చేయకుండా పరిశ్రమలకు అనుమతులు ఇస్తున్నాం. గ్రీన్ అమోనియా ద్వారా ప్రకతి సేద్యానికి కూడా ఎంతో ఉపయోగం ఉంటుంది. తద్వారా పర్యావరణానికి మేలు, ప్రజల ఆరోగ్యానికి రక్షణ. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా అభివద్ధి జరిగి సంపద రావాలి. తద్వారా సంక్షేమం జరగాలి' అని సీఎం అన్నారు. 'దేశానికి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం మన రాష్ట్రానికే వచ్చాయి...దీనికి కారణం ఆంధ్రప్రదేశ్‌పై ఉన్న నమ్మకం. రాష్ట్రంలో విద్యుత్ కొనుగోలు భారాన్ని రూ.1.19 మేర తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నాం. ఇప్పటికే యూనిట్‌కు 29 పైసల మేర కొనుగోలు భారాన్ని తగ్గించాం. ట్రాన్స్ మిషన్ నష్టాలు కూడా తగ్గిస్తాం. విశాఖకు 1 గిగావాట్ సామర్థ్యంతో ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేసేందుకు గూగుల్ సంస్థ ముందుకు వచ్చింది. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి, క్వాంటం వంటి రంగాలపై దష్టి సారించి భవిష్యత్‌కు నాంది పలికాం. ఈ ఏడాదిలోనే అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ సేవలు ప్రారంభం అవుతాయి. రాష్ట్రంలో స్పేస్ టెక్నాలజీ లాంటి సాంకేతికతపై కూడా పెద్ద ఎత్తున పురోగతి సాధిస్తాం. భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ నాలెడ్జ్ ఎకానమీకి కేంద్రంగా మారుతుంది. గ్లోబల్ సంస్థలు ఏపీ నుంచి కార్యకలాపాలు నిర్వహించాలని పిలుపునిస్తున్నాను. రాష్ట్రంలోకి వచ్చే పెట్టుబడులకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుంది' అని పెట్టుబడిదారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా ఇచ్చారు.

## పారిశ్రామికవేత్తలకు అండగా కూటమి ప్రభుత్వం

-మొదటిపేజీ తరువాయి

పెట్టారు. కూటమి ప్రభుత్వం మాత్రం ప్రతి అడుగులో పెట్టుబడిదారుల్లో విశ్వాసం నింపుతుంది. వారికి అండగా నిలుస్తుంది. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి నేతత్వంలోని మా ప్రభుత్వం నుంచి పెట్టుబడిదారులకు ఎలాంటి వేధింపులు ఉండవు. బలమైన సంకల్పం ఉంటే ఏదైనా సాధించగలం అని గ్రీన్ కో వ్యవస్థాపకులు చలమలశెట్టి అనిల్ నిరూపించారు. అనేక కష్టనష్టాలను తట్టుకుని ఈ రోజున ఏఎం గ్రీన్ కంపెనీ స్థాపించారు. కాకినాడలో 495 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్రాజెక్టు ఏర్పాటు కానుంది. ఏడాదికి 1.5 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నారు. రూ. 15, 600 కోట్లు పెట్టుబడితో ప్రారంభం అవుతున్న ఈ సంస్థలో 8 బిలియన్ డాలర్ల విలువైన ఉత్పాదక ఇంధన పెట్టుబడులు రానున్నాయి. 2027 ఏడాది చివరికి తొలి దశ కమిషనింగ్ లక్ష్యంగా, పునరుత్పాదక ఇంధన ఆధారిత శుద్ధ ఇంధన కేంద్రంగా ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకోబోతోంది. నిర్మాణ దశలో సుమారు 8,000 మందికి, ఆపరేషన్ దశలో సుమారు 1,500 మందికి ప్రత్యక్ష ఉపాధి, పరోక్షంగా కొన్ని వేల మందికి దీర్ఘకాల ఉపాధి అవకాశాలు సష్టించే ఈ ప్రాజెక్టు విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వ్యవస్థాపకులు అయిన చలమలశెట్టి అనిల్ మహేష్ అభినందనలు తెలియజేస్తున్నాను. గ్రీన్ అమోనియా ప్రాజెక్టు ద్వారా రాష్ట్రానికి ఎన్నో దీర్ఘకాలిక లాభాలు కలగనున్నాయి. ఇది రాష్ట్రాన్ని విద్యుత్ రంగ సంక్షోభం నుంచి బయటపడేస్తుంది. పెట్టుబడిదారుల్లో విశ్వాసం నింపుతుంది. గత ప్రభుత్వం అధికారం చేపట్టిన రెండు నెలల్లోనే విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు రద్దు చేసి, పునః సమీక్ష పేరిట విద్యుత్ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టేసింది. కియా లాంటి సంస్థ ప్రతినిధులపై కూడా బహిరంగ బెదిరింపులకు దిగారు. కూటమి ప్రభుత్వం పూర్తి స్థాయిలో పెట్టుబడిదారులకు సహకరిస్తూ.. యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా అడుగులు వేస్తుంద"న్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు, కాకినాడ జిల్లా ఉన్నతాధికారులు, ఏఎం గ్రీన్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## వైసీపీకి అమరావతి పాపమే శాపమైంది

-మొదటిపేజీ తరువాయి

రాజధానుల పేరుతో జగన్ రెడ్డి ఐదేళ్లు కాలయాపన చేసి, ఒక్క రాజధానినైనా నిర్మించకుండా రాష్ట్రాన్ని అయోమయంలోకి నెట్టారని.. ఇది తుగ్లక్ పాలనకు సమానమని మంత్రి విమర్శించారు. అమరావతిని ఎడారిగా, శ్మశానంతో పోల్చి, కమ్మరావతి – బ్రహ్మరావతి వంటి నీచమైన మాటలతో ప్రాంతీయ, కుల విద్వేషాలు రెచ్చగొట్టడంతో వైసీపీ రాజకీయాల స్థాయిని బయటపెట్టిందని పేర్కొన్నారు. న్యాయం కోసం శాంతియుతంగా ఉద్యమించిన రైతులు, మహిళలపై పోలీసులతో దౌర్జన్యం చేయించి ఉద్యమాన్ని అణచివేయాలని జగన్ ప్రభుత్వం ప్రయత్నించిందని మంత్రి ఆరోపణలు చేశారు.

# ఇబ్రహీంపట్నంలో వరుస ద్విచక్ర వాహనాల దొంగతనాలు

**మైలవరం ప్రతినిధి (శుభోదయం న్యూస్):**

ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఇబ్రహీంపట్నం మండల పరిధిలో వరుస బైక్ దొంగతనాలు జరుగుతున్నాయి. రాత్రి సమయంలో మద్యం మత్తులో గంజాయి మత్తులో యువకులు రోడ్డుపై హల్చల్ చేస్తూ గత కొంతకాలంగా నేషనల్ హైవే ఎన్ హెచ్ 9 పై లారీ డ్రైవర్ల పై దాడులు చేసి వారి వద్ద ఉన్న నగదు మొబైల్ ఫోన్లు కూడా దొంగతనాలు చేస్తున్నట్లు సమాచారం. గత కొంతకాలంగా ఇబ్రహీంపట్నం మండల పరిధిలో గంజాయి మత్తులో యువకులు హల్చల్ చేస్తూ రోడ్లపై ఏదైనా సుదూర ప్రాంతాలకు వెళ్ళవలసిన వారిపై దాడులు చేస్తూ హల్చల్ చేస్తు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఇబ్రహీంపట్నం సెంటర్లో రాత్రి 12 గంటలు సమయం దాటిన తర్వాత యువకులు మద్యం సేవించి అటుగా వెళ్లే వారి దగ్గర నుండి దొరికిన కాడికి దొరికినట్లు దోచుకుంటూ ఆపై వారిపై దాడులు చేస్తూ రెచ్చిపోతున్నారు. వేరే ప్రాంతాలు నుండి ఇటుగా వెళ్లే ఎంతోమంది లారీ డ్రైవర్లపై దాడులు చేసి వారి వద్ద నగదు మరియు సెల్ ఫోన్లు దొంగతనం చేసిన దాఖలాలు ఎన్నో ఉన్నాయి. అదేవిధంగా ఇబ్రహీంపట్నం ప్రాంతంలో వరుస ద్విచక్ర వాహనాలు చోరీలు కూడా గత కొంతకాలంగా ఎక్కువైపోయాయి అనేది స్థానికంగా బలమైన వాదన. ఇబ్రహీంపట్నం ప్రాంతంలో పలుమార్లు గంజాయి మత్తులో గంజాయి విక్రయిస్తూ ఉన్నటువంటి ఎంతోమందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నా కూడా ఫలితం లేకుండా పోతుంది. విచ్చలవిడితనం ఆపై బరితెగింపుతో రోడ్లపైకి వచ్చి ఇష్టానుసారంగా ఎవరి మీద పడితే వారి మీద దాడులు చేస్తూ ఆపై దొంగతనాలు చేస్తూ వీరంగం సృష్టిస్తున్న వారిని అడ్డుకునే ధైర్యం ఎవరూ చేయలేకపోవడం తో ఎవరికి వాడు నాకు నేనే గొప్ప అంటూ రెచ్చిపోతున్నారు. గత కొంతకాలంగా ఇబ్రహీంపట్నం మండల పరిధిలో అర్ధరాత్రి వేళ వరుస చోరీలు ఆపై దాడులు చేసే వారిలో అధిక శాతం మైనర్లే ఉండడం గమనార్హం అదేవిధంగా ఈజీ మనీకి అలవాటు పడింది కొందరు యువకులు రాత్రికి సమయం లో ఎక్కడపడితే అక్కడ దొంగతనాలు చేస్తున్నారు ఇదే కోవలో గతంలో కూడా ఈ ప్రాంతంలో అర్ధరాత్రి వేళ వెళ్లే ఆర్టీసీ డ్రైవర్ల పై కూడా దాడులు జరిగిన సందర్భాలు ఉన్నాయి అదేవిధంగా జెన్కో కాలనీలలో కూడా ద్విచక్ర వాహనాలు మరియు ఇళ్లల్లో చోరీలకు పాల్పడిన సంఘటనలు ఎన్నో ఇక ద్విచక్ర వాహనాల చోరీలు అయితే లెక్కేలేదు.

**బరితెగింపు..**

సిసి కెమెరాలు పెట్టుకున్న కూడా దొంగతనాలు చేసే వారికి కళ్లెం వేయలేకపోవడం వలన ఎప్పటికప్పుడు ఈ గ్యాంగులు రెచ్చిపోతూనే ఉన్నాయి. ఎప్పటికప్పుడు చోరీలు చేయడం తప్పించుకోవడం వారికి షరా మామూలే అన్నట్లుగా మారింది దానితో మండల పరిధిలో ఉన్నటువంటి గ్రామాల ప్రజలు ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో రోడ్డుకి రావాలన్నా కూడా భయపడే విధంగా ఇక్కడ పరిస్థితి ఏర్పడింది.ఇదే అదునుగా భావించిన కొంతమంది బరితెగించి యదేచ్ఛగా దోపిడీలకు చేస్తున్నారు.రాత్రి వేళల్లో వేరే ప్రాంతాల నుండి దూరప్రయాణాలు చేసే వారికి కూడా వీరితో తిప్పలు తప్పడం లేదు దారి కాచి దోపిడీలు చేస్తున్నారు. లారీ డ్రైవర్ల పరిస్థితి అయితే వర్ణనాతీతం ఎంతో దూరం నుండి ప్రయాణం చేసి అలసిపోయి కాసేపు సేద తీరాలని రోడ్ల పక్కన ఆగడమే పాపం ఈ గ్యాంగులు ప్రత్యక్షమయ్యి లారీ లో డీసెల్, డ్రైవర్ వద్ద ఉన్న నగదు, మొబైల్ ఫోన్లను లాక్కోవడం ఆపై అక్కడ నుండి ఉడాయించడం లేదా ఎవరైనా వీరిని అడ్డుకోవాలని చూస్తే దాడులు చేస్తూ వారికి చుక్కలు చూపిస్తున్నారు.

**ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడే వారిలో మైనర్లు అధికం**

ఈ మధ్య కాలంలో ఎక్కడ ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడినా వారిలో అధిక శాతం మైనర్లు మాత్రమే ఉండడం గమనార్హం అదేవిధంగా చెడు వ్యసనాలకు బానిసలుగా మారి గంజాయి,మద్యం లాంటి మత్తులో కష్టపడకుండా సంపాదించేందుకు అలవాటు పడి ఇలా చోరీలకు పాల్పడుతూ అలా వచ్చిన సొమ్ముతో మరింత విలాసాలకు అలవాటు పడుతున్నారు అనేది సత్యం.ఇదే కోవలో గతంలో పోలీసులు ఎన్నో కేసులలో అదుపులోకి తీసుకున్న వారిలో చాలా మంది మైనర్లు కావడం విశేషం. మద్యం ,గంజాయి మరియు ఇతర చెడు వ్యసనాలకు బానిసైన ఎంతోమంది చిన్న వయసులోనే తమ యొక్క బంగారు భవిష్యత్ ను తమ చేతులతో తామే కాళ రాసుకోవడం జరుగుతుంది.

**పోలీసులకే సవాల్ విసురుతున్న దొంగలు**

ఇబ్రహీంపట్నం మండల పరిధిలో వరుస చోరీలతో స్వైర విహారం చేస్తున్న ఈ కేటుగాళ్లు ఎప్పటికప్పుడు కొత్త కొత్త పద్ధతుల్లో దొంగతనాలు చేస్తూ పోలీసులకు దొరకకుండా తప్పించుని తిరుగుతూ వరుస దొంగతనాలకు పాల్పడుతుండటంతో వీరిని పట్టుకోవడం పోలీసులకు పెద్ద సవాలు గా మారింది. ఎంత కఠిన చర్యలు తీసుకున్నా కూడా వరుసగా దొంగతనాలు జరుగుతూనే ఉండడంతో ఈ వ్యవహారం పోలీసులకు కూడా పెద్ద తలనొప్పిగా మారింది.వరుస ద్విచక్ర వాహనాల చోరీలతో స్థానిక ప్రజలు భయభ్రాంతులకు గురి చేస్తున్న వీరిపై స్థానిక ఇబ్రహీంపట్నం పోలీసులు ఉక్కు పాదం మోపాలని ప్రజలు కోరుతున్నారు.తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి తాము పోగొట్టుకున్న వాహనాలను తిరిగి తమకు అప్పగించే విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు..

**విచ్చల విడిగా మద్యం, గంజాయి అమ్మకాలు**

ఇబ్రహీంపట్నం మండలం వ్యాప్తంగా రోజు రోజుకి పుట్టకొక్కులు లా పుట్టుకొస్తున్న బెల్ట్ షాపులు అందులోనూ రాత్రి పగలు తేడా లేకుండా ఎక్కడ పడితే అక్కడ మద్యం అమ్మకాలు జోరుగా జరుగుతుండడం తో రాత్రి పగలు తేడా లేకుండా పూటు గా మద్యం సేవించడం తర్వాత రోడ్లపైకి వచ్చి విచ్చలవిడిగా తిరగడం మళ్ళీ అదే మద్యం గంజాయి కోసం నేరాలు చేయడం జరుగుతుంది. ఇలానే మరి కొంతకాలం కొనసాగితే పూర్తిగా నేరాలకు కేరాఫ్ అడ్రస్ గా నేరస్తులకు అడ్డాగా మారే ప్రమాదమూ లేకపోలేదు.

# అధికారుల నిర్లక్ష్యానికి బలైపోతున్న సాటిలైట్ సిటీ

**అపార్ట్మెంట్లు వాంబే గృహాలు (రాజీవ్ గృహ)**
**ప్రజల కష్టాలపై బిజెపి ఘాటైన ప్రశ్న**

**రాజమహేంద్రవరం జిల్లా, ప్రతినిధి రాజేశ్వరరావు(శుభోదయం న్యూస్):**





రాజమండ్రి రూరల్ సాటిలైట్ సిటీ పరిధిలోని వాంబే గృహాలు (రాజీవ్ గృహలు) దుర్భర పరిస్థితుల్లో నలుగుతున్నాయని భారతీయ జనతా పార్టీ ఆందోళన వ్యక్తం చేసింది. బిజెపి నిర్వహిస్తున్న "జనతా వారధి" కార్యక్రమానికి శాటిలైట్ సిటీ ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు, మండల అధ్యక్షులు మట్టా నాగబాబు నేతృత్వంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రొంగల గోపీశ్రీనివాస్, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ యానాపు ఏసు, మండల నాయకులు కలిసి వాంబే గృహాల ప్రాంతాన్ని పరిశీలించారు. వారు మాట్లాడుతూ 80 బ్లాకులు, 960 ఫ్లాట్లతో ఉన్న ఈ కాలనీలో అడుగడుగునా సమస్యలే కనిపించాయని బిజెపి నాయకులు తెలిపారు. గత ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని ఐదేండ్లు పూర్తిగా విస్మరించడంతో పరిష్కరించలేని స్తితికి సమస్యలు చేరాయి.బ్లాక్‌ల వెనుక బిల్డింగ్ ల మధ్య దుర్భర వాతావరణం ఉంది. చెత్త పేరుకుపోయి వాటర్ పైపుల నుంచి లీక్ అవుతున్న నీరు కలసి పెద్ద మురుగు కాలువలవలె కనిపిస్తున్నాయి. భరించలేని దుర్వాసన వచ్చి పూర్తిగా శిథిలావస్థకు చేరి, పరిసరాలు తీవ్రంగా దుర్గంధభరితంగా మారాయని పేర్కొన్నారు. పైపుల లీకేజీల వల్ల త్రాగునీరు కలుషితం అవుతుండగా, గోదావరి నీటిని సరఫరా చేయాల్సిన అవసరం అత్యవసరంగా ఉందన్నారు.కొన్ని బిల్డింగ్‌ల పునాదుల చుట్టూ గోడలు కూలిపోతూ, మట్టి మురుగు కాలువల్లోకి చేరుతున్న పరిస్థితి ఆందోళన కలిగిస్తోందన్నారు. అనేక బ్లాకుల్లో నివాసాలు ఖాళీ అవుతుండటంతో, అక్కడ సంఘ వ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిపారు. అశుభ్రమైన వాతావరణం కారణంగా దోమలు విపరీతంగా పెరిగి, విషజ్వరాలు ప్రబలుతున్నా సంబంధిత అధికారులు నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని బిజెపి నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రాంత ప్రజలు పేద, మధ్యతరగతి వర్గాలకు చెందినవారు కావడంతో, తమ సమస్యలను స్వయంగా పరిష్కరించుకునే పరిస్థితి లేదని స్పష్టం చేశారు.ప్రజల కష్టాలను కళ్లారా చూశామని, ఈ దుర్భర పరిస్థితికి బాధ్యులైన అధికారులను నిలదీస్తామని, శాటిలైట్ సిటీ ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించే వరకు బిజెపి వారి అండగా నిలుస్తుందని నాయకులు హామీ ఇచ్చారు. ఉన్నత అధికారులు తక్షణమే ఈ ప్రాంతంలో పర్యటన చేయాలి. బిల్డింగ్ ల మధ్య చెత్తా మురుగు తొలగించి సీసీ వర్క్ నిర్వహించాలి. ప్రత్యేక బడ్జెట్ కేటాయించడం ద్వారా త్రాగునీరు పైప్ లైన్ మరియు మురుగు కాల్వలు మెరుగుపరచాలి. బిల్డింగ్ లు అన్ని ఆధునీకరించాలి. గ్రూప్ హౌస్ మెయింటైనెన్స్ పై హౌసింగ్ బోర్డు అవగాహన సమావేశాలు నిర్వహించాలి. పై అన్ని అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తాం అన్నారు.ఈ కార్యక్రమంలో మన్నెం శ్రీనివాస్, మజ్జి సాయి, పబ్బిత్ సతీష్, అన్నబత్తుల సాంబయ్య, కర్రి హరి, అత్తిలి సోమేశ్వరరావు, మిర్భని శివకుమార్ తదితర స్థానిక నాయకులు బిజెపి మండల జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# బొజ్జల సూపర్ సిక్స్ క్రికెట్ టోర్నమెంట్ ఘన విజయం

**శ్రీకాళహస్తి,రిపోర్టర్ బాబు ం (శుభోదయం న్యూస్):**

యువతను క్రీడల వైపు నడిపిస్తున్న యువ నాయకుడు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సంక్రాంతి పండుగను పురస్కరించుకుని శ్రీకాళహస్తిలో నిర్వహించిన బొజ్జల క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా విజయవంతమైంది. యువతను చెడు మార్గాల నుంచి దూరంగా ఉంచి క్రీడల వైపు ప్రోత్సహించాలనే లక్ష్యంతో బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఈ టోర్నమెంట్‌ను సంకల్ప్ స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించగా,ఎం స్టోర్ ఫ్యాషన్ మాల్ స్పాన్సర్‌గా నిలిచి పూర్తి సహకారం అందించింది.గత ఐదు రోజులుగా కొనసాగిన ఈ టోర్నమెంట్‌లో శ్రీకాళహస్తి నియోజకవర్గానికి చెందిన దాదాపు 48 జట్లు పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించాయి.ఫైనల్ మ్యాచ్‌లో శ్రీకాళహస్తికి చెందిన ఎయిర్ ఫోర్స్ జట్టు విజేతగా నిలవగా,సుబ్బు సిక్సర్స్ జట్టు రన్నరప్‌గా నిలిచింది.ఈ టోర్నమెంట్‌కు ముఖ్య అతిథిగా హాజరైన శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాతృమూర్తి బృందమ్మ,ఎం స్టోర్ మేనేజ్మెంట్ విజేతలకు బహుమతులు,నగదు పురస్కారాలను అందజేశారు.విజేత ఎయిర్ ఫోర్స్ జట్టుకు 10 వేల రూపాయలు రన్నరప్ సుబ్బు సిక్సర్స్ జట్టుకు 5 వేల రూపాయలు ప్రైజ్ మనీ అందించారు. ఫైనల్ మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన ఇర్ఫాన్ (ఎయిర్ ఫోర్స్ జట్టు)కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించగా, టోర్నమెంట్ మొత్తంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన రోషద్ (సుబ్బు సిక్సర్స్ జట్టు)కు మోస్ట్ వాల్యూవబుల్




ప్లేయర్(ఎం.వి.పి) అవార్డు అందించారు. అలాగే బెస్ట్ బ్యాట్స్‌మన్: మనోజ్ (ఈ.సి.సి జట్టు)బెస్ట్ బౌలర్: వెంకీ (గల్లీ క్రికెటర్స్ జట్టు)బెస్ట్ టీం: సన్నిధి వీధి జట్టు ఫెయిర్ ప్లే అవార్డు, సాయి జట్టు బెస్ట్ పర్ఫార్మెన్స్ టీం: ఎం.ఎస్.డి రాయల్స్ జట్టు నిలిచాయి ఈ సందర్భంగా బొజ్జల బృందమ్మ మాట్లాడుతూ క్రీడలను ప్రోత్సహించే విషయంలో సుధీర్ రెడ్డి మొట్టమొదటి స్థానంలో ఉన్న నాయకుడని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు,ఎం.సుబ్బయ్య,కాసరం రమేష్,టిడిపి నాయకులు కార్యకర్తలు,క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## ఎమ్మెల్యే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఇచ్చిన అర్జీకి పరిష్కారం

**శ్రీకాళహస్తి,రిపోర్టర్ బాబు(శుభోదయం న్యూస్);**



శ్రీకాళహస్తి పట్టణంలోని పంచాయతీరాజ్ అతిథి గృహం వద్ద శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలు ఇచ్చిన అర్జీలకు బాధితులకు న్యాయం జరిగింది. తొట్టంబేడు మండల రెవిన్యూ అధికారులు ఫిర్యాదు మేరకు ఆక్రమణదారులను నుండి నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరిగే విధంగా రికార్డులు పరిశీలించి భూమిని సర్వే చేసి శనివారం భూమిని అప్పగించారు.తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి డివిజన్ తొట్టంబేడు మండలం చోడవరం గ్రామ నివాసులైన బి.సుజాత మరియు కె.వెంకటసుబ్బమ్మ అనువారుకి సర్వే నెంబర్ 150/2 విస్తీర్ణం 1.50 సెంట్లు మరియు సర్వే నెంబర్ 150/5 విస్తీర్ణం1.50 సెంట్లు భూమికి ప్రభుత్వము వారు దరఖాస్తు పట్టా మంజూరు చేసియున్నారు.సదరు భూమిని ఇతరులు ఆక్రమణ చేస్తున్నారని శాసన సభ్యులు శ్రీ కాళహస్తి వారి వద్ద ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు అర్జీని సమర్పించుకున్నారు.సదరు అర్జీ విషయమై తహసీల్దారు భారతి ఆదేశాలు మేరకు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుజాత,గ్రామ రెవెన్యూ అధికారి వెంకటేశు లు,గ్రామ సర్వేయర్ వారు సదరు ప్రదేశమునకు వెళ్ళి ఆక్రమణకు గురైన భూమిని సర్వేయర్ వారు సదరు సర్వే నెంబర్ ను గుర్తించి సదరు భూమిని అర్జీదారులకు చూపడమైనది.కావున వీరి భూ తగాదా ను పరిస్కరించడమైనది. దీంతో బాధితులు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికు రెవిన్యూ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## తెలుగు దినపత్రిక క్యాలెండర్లను సింగపూర్ నాగేష్ తరపున విడుదల చేసిన మాజీ సర్పంచ్ టేకూరి రామసుబ్బమ్మ

**పాములపాడు, మండల రిపోర్టర్ - జి.సాయి కృష్ణ (శుభోదయం న్యూస్):**



పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో దేశ పోరాటం తెలుగు దినపత్రిక క్యాలెండర్లను సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు తరపున మాజీ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మ, గ్రామ నాయకులు నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్ (డీసీ) ఆల్ఫ్రెడ్, బూత్ కన్వీనర్ బోనపల్లె వినయ్ కుమార్, వేమారెడ్డి, టేకూరి భాస్కర్, బోనాల భాస్కర్, మద్దూరు ప్రసాద్, రత్నాకర్, మహానంది, నాగేశ్వర నాయక్, కిరణ్, జనసేన శేష, శ్రీధర్, తాటిపాటి నాయుడు, బోనపల్లె సురేష్, మొగిలి శ్రీను, పక్కిరయ్య, చిన్న హుసన్నయ్య, సుబ్బారాయుడు, హుస్సేన్ భాష తదితరులతో కలిసి విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భముగా గ్రామ మాజీ సర్పంచ్ టేకూరి. రామసుబ్బమ్మ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం రాకముందు నుండి వార్తాపత్రికలు మారుమూల ప్రాంతాల నుండి ప్రపంచ దేశాల వరకు ప్రతి సమాచారాన్ని ప్రజలకు చేరవస్తాయన్నారు. దేశ స్వాతంత్ర ఉద్యమంలో కూడా వార్త పత్రికలు ప్రముఖ పాత్ర పోషించాయన్నారు. ఏ వ్యక్తి గొప్ప వ్యక్తి కావాలంటే, పై స్థాయికి ఎదగాలంటే పత్రికలే కీలకమన్నారు. ఎక్కడ అన్యాయాలు, అక్రమాలు, దౌర్జన్యాలు, విపత్తులు ఏమి జరిగినా కూడా ప్రతి సమాచారం ఈ వార్త పత్రికల ద్వారానే తెలుసుకుంటున్నామన్నారు. కనుక ప్రతి ఒక్కరూ వార్తా పత్రికలను ఆదరించాలని అప్పుడు అవి మన అభివృద్ధికి పూల బాటలు వేస్తాయని అన్నారు.

## ఆదోనిలో ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి

**భూ రికార్డుల ప్రక్షాళన చేయాలి: సిపిఎం డిమాండ్**

**ఆదోని, డివిజన్ ఇంచార్జ్ - వెంకటేష్ (శుభోదయం న్యూస్):**



ఆదోని నియోజకవర్గంలో ప్రభుత్వ స్థలాలు, భూములను పరిరక్షించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం నాయకులు శనివారం డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో పరిపాలన ఇన్చార్జి అధికారికి సిపిఎం పార్టీ జిల్లా సీనియర్ నాయకులు ఈరన్న, పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, నాయకులు గోపాల్, తిప్పన్న, వీరేష్, కృష్ణమూర్తి తదితరులు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఆదోనిలో ప్రభుత్వ స్థలాల పరిరక్షణ విషయంలో అధికారులు పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రహదారులు, వంకలు, వాగులు, స్మశాన వాటికలు, కొండ పరంపోగు స్థలాలపై కొందరు డేగా కన్నుతో అధికారులు సహకారంతో స్థలాలను గుర్తించి కబ్జా చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. ఈ విషయాన్ని రెవెన్యూ అధికారులు తెలిసినా చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.అలాగే పేదలకు కేటాయిస్తున్న ఇంటి స్థలాల్లో ఒకే ఇంటి పట్టాను పేర్లు మారుస్తూ ఇద్దరు, ముగ్గురికి ఇవ్వడం వల్ల పరస్పర వివాదాలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. దీనికి పూర్తిగా అధికారుల తప్పిదమే కారణమని వారు అన్నారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని ఆదోని తహసిల్దార్ కార్యాలయంలోని భూ రికార్డులను ప్రక్షాళన చేసి, ఒకే పట్టా ఒకరికి మాత్రమే ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బాధితులను సమీకరించి తహసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు

# బహిరంగ మద్యం సేవిస్తున్న మందుబాబుల పై పోలీసుల ఉక్కుపాదం

### లక్ష్యంగా నగరవ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్ లు
### సీపీ శంఖబ్రత బాగ్చి ఆదేశాలతో కేసుల నమోదు





విశాఖ జిల్లా, ప్రతినిధి - రవికుమార్ శుభోదయం న్యూస్):

నగరంలో ప్రజా శాంతి, క్రమశిక్షణను కాపాడేందుకు విశాఖ సిటీ పోలీసులు కఠిన చర్యలకు ప్రాంభించారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం ద్వారా ప్రజలకు అసౌకర్యం కలిగిస్తూ, శాంతిభద్రతలకు భంగం కలిగిస్తున్న వారిపై పోలీసులు పంజా విసిరారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. సీపీ శంఖబ్రత బాగ్చి ఆదేశాలతో నగర పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక డ్రైవ్లు నిర్వహించారు. ఈ ప్రత్యేక తనిఖీల్లో బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్ పరిసరాలు, పార్కులు, బీచ్ రోడ్లు, ప్రధాన కూడళ్లు, నిర్మానుష్యం ప్రాంతాల్లో అలాగే రహదారుల పక్కన వంటి జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాలను పోలీసులు ప్రత్యేకంగా పర్యవేక్షించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ ప్రజలను ఇబ్బంది పెడుతున్న పలువురు వ్యక్తులను పోలీసులు గుర్తించి పట్టుకుని, నిబంధనల ప్రకారం కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.బహిరంగ మద్యం సేవించడం తో రోడ్డు ప్రమాదాలు, గొడవలు, అసభ్య ప్రవర్తన, మహిళలు మరియు పిల్లలకు భయాందోళనలు ఏర్పడే అవకాశాలు ఉన్నాయని పోలీసులు స్పష్టం చేశారు. ఇటువంటి చర్యలు సమాజంపై ప్రతికూల ప్రభావం చూపుతాయని పేర్కొంటూ, ప్రజా ప్రదేశాల్లో మద్యం సేవించడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. ముఖ్యంగా యువత మద్యం మత్తులో తప్పుదారి పడకుండా అవగాహన కల్పించడంపైనా పోలీసులు దృష్టి సారించారు. ఈ సందర్భంగా సిపి శంఖబత్ర బాగ్చి మాట్లాడుతూ శాంతియుత వాతావరణాన్ని కాపాడటమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. బహిరంగ మద్యం సేవించిన ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, భవిష్యత్తు లోనూ ఇలాంటి ప్రత్యేక తనిఖీలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ప్రజల రక్షణ, భద్రత కోసమే ఈ చర్యలు చేపడుతున్నామని వివరించారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం లేదా చట్ట విరుద్ధ కార్యకలాపాలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని కోరారు. సమాజంలో శాంతి, భద్రతల పరిరక్షణకు పోలీస్-ప్రజల సమన్వయం ఎంతో అవసరమని వారు పేర్కొన్నారు.

## వేగాన్ని నియంత్రిస్తే ప్రమాదాల బారిన పడే అవకాశం

**తక్కువ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నీలం రాజాబాబు**

గుంతకల్లు ప్రతినిధి, పల్లె రామాంజనేయులు(శుభోదయం న్యూస్):



వేగాన్ని నియంత్రించడం ద్వారా ప్రమాదాలు బారిన పడే అవకాశాలు చాలా వరకు తగ్గుతాయి అని ఇది ప్రతి ఒక్కరు గమనించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నీలం రాజాబాబు పేర్కొన్నారు జాతీయ రహదారి భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా శనివారం హైవే రోడ్ లో వాహనదారులకు ఆయన పలు సూచనలు చేశారు వాహనాన్ని నడిపేటప్పుడు రోడ్డు భద్రత తప్పకుండా పాటించాలన్నారు దీంతోపాటు వేగాన్ని నియంత్రిస్తే ప్రమాదాల బారిన పడే అవకాశాలు తగ్గవచ్చు అన్నారు ఈ కార్యక్రమంలో మోటర్ వెహికల్ సిబ్బంది వాహనదారులు పాల్గొన్నారు

## వాహనాలకు పొల్యూషన్ సర్టిఫికెట్ తప్పనిసరి ఈస్ట్ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం శ్రీను

విశాఖ జిల్లా ప్రతినిధి - రవికుమార్ (శుభోదయం న్యూస్):



సిటీ పోలీస్ వారి విజ్ఞప్తి విశాఖపట్నం నగర పరిధిలో వాహనాలు ద్వారా వచ్చే పొగతో విపరతిమైన వాయు కాలుష్యం పెరిగిపోతున్నందున దానిని నియంత్రిచే చర్యలు లో భాగంగా విశాఖపట్నం సిటీ పోలీస్ కమీషనర్ వారి ఆదేశాలు మేరకు వాహనదారులు అందరు విడిగా మీ యొక్క వాహనాలకు పొల్యూషన్ సర్టిఫికెట్ తప్పనిసరిగా చేయించుకోవలెను మరియు మీ వాహనాలకు పెట్రోల్/డీజిల్ బంకుల యందు పొల్యూషన్ సర్టిఫికెట్ చూపించవలెను లేని యడల మీ యొక్క వాహనాలకు పెట్రోల్ బంకుల వద్ద పెట్రోల్ కొట్టబడదు. అలాగే పోలీస్ వారు వాహనాలు తనిఖీ సమయములో మీయొక్క వాహనాల పొల్యూషన్ సర్టిఫికెట్ చూపని యెడల దానికి 1535 /- రూ యాక్ట్ ప్రకారం జరిమానా విధించ బడును. కావున వాహనదారులు అందరు మీ యొక్క వ్యక్తిగత బాధ్యతగా పొల్యూషన్ సర్టిఫికెట్ చేయించుకోవలెను మరియు వాయు కాలుష్యం నియంత్రిచేందుకు సహకరించవలెను.పై కార్యక్రమంలో ఎం.శ్రీను, ఇన్స్పెక్టర్, ఈస్ట్ ట్రాఫిక్ సర్కిల్ సింహాచలం, ఎస్ ఐ టౌన్ ట్రాఫిక్, టౌన్ ట్రాఫిక్ మెన్,పెట్రోల్ బంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## పిడుగురాళ్లలో ఎన్టీఆర్ 30వ వర్ధంతి నివాళి కార్యక్రమం

పిడుగురాళ్ల టౌన్,రిపోర్టర్ శ్రీనివాసరావు(శుభోదయం న్యూస్):



విశ్వవిఖ్యాత, నటసార్వభౌమ, నటరత్న, పద్మశ్రీ డాక్టర్ "స్వర్గీయ" నందమూరి తారక రామారావు గారి 30వ వర్ధంతి సందర్భంగా ఇరోజు అనగా 18.01.2026 ఉదయం 10.30 నిమిషములకు పిడుగురాళ్ల పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ నందు "స్వర్గీయ నందమూరి తారక రామారావు" గారి విగ్రహానికి గురజాల నియోజకవర్గ శాసనసభ్యులు మాన్యశ్రీ యరపతినేని శ్రీనివాసరావు గారు పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించడం జరుగును. తదుపరి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. కావున పిడుగురాళ్ల పట్టణంలోని తెలుగుదేశం, జనసేన మరియు బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు, అభిమానులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసినదిగా కోరుచున్నాము ఇట్లు; పట్టణ తెలుగుదేశం పార్టీ పిడుగురాళ్ల

## శ్రీహరికోట నూతన ఎస్సైగా నాగబాబు బాధ్యతలు స్వీకరణ

తిరుపతి జిల్లా స్టేట్ బ్యూరో కృష్ణమోహన్(శుభోదయం న్యూస్):



శ్రీహరికోట పోలీస్ స్టేషన్ నూతన సబ్ ఇన్స్పెక్టర్గా శనివారం నాడు నాగబాబు పదవి బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా శ్రీహరి కోట పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న ఎస్ఐ బదిలీ అవడంతో ఆయన స్థానంలో నాగబాబు పదవి బాధ్యతలు చేపట్టారు.పోలీసు సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు రు ఈ సందర్భంగా నూతన ఎస్సై నాగబాబు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయంగా పనిచేస్తానని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, పోలీస్ స్టేషన్కు వచ్చేటువంటి బాధితులకు తక్షణ న్యాయం జరిగేలా చూస్తానని అన్నారు, సామాన్య ప్రజలకు పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని,చట్ట వ్యతిరేక కార్యకలాపాలను ఉక్కుపాదంతో అణిచివేస్తానని ఆయన వివరించారు. శ్రీహరికోట అత్యంత కీలకమైన ఇస్రో ప్రాంతం కావడంతో భద్రతాపరంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా లోటుపాట్లు లేకుండా, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విధులు నిర్వర్తిస్తానని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, నాయకులు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## దేవి,గౌరీ శంకరుల రథోత్సవం, పాశాలమ్మ జాతర మహోత్సవంలో పాల్గొన్న కంబాల

గోకవరం, మండల రిపోర్టర్ - శివప్రసాద్ (శుభోదయం న్యూస్):



కోరుకొండ మండలం శ్రీరంగపట్నం గ్రామంలో శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించిన, దేవి,గౌరీ శంకరుల రథోత్సవ కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. అలయంలో గౌరీ శంకరులు, దేవి అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవి, గౌరీ శంకరుల రథానికి కొబ్బరికాయ కొట్టి, ప్రారంభించారు. రథోత్సవం ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు నిర్వహించిన డ్రాలో గెలిపొందిన మహిళలకు చీరలు, బహుమతులు పంపిణీ చేశారు. అనంతరం కాపవరం గ్రామంలో జరిగిన శ్రీశ్రీశ్రీ పాశాలమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవాల్లో పాల్గొన్నారు. తొలిత ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు బానసంచ కాల్పులతో ఘన స్వాగతం పలికారు. అలయం అమ్మవారిని దర్శించుకుని, అమ్మవారి రథాన్ని లాగి ఊరేగింపుని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ, టీడీపీ, జనసేన నాయకులు, కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## నరసన్న పల్లెలో అశేష జనవాహిని మధ్య శ్రీ జగన్మాత ఈశ్వరి మహాదేవి గ్రామోత్సవం

బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి(శుభోదయం న్యూస్):



బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలోని నరసన్నపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ జగన్మాత ఈశ్వరి మహాదేవి గ్రామోత్సవం.. అశేష జనవాహి మధ్య గ్రామోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటి వద్ద కాయా కర్పూరం మొక్కు చెల్లించుకున్నారు. అలాగే గ్రామంలో పిల్లలు పెద్దలు రంగులు చెందులు కుంటూ డప్పు వాయిదాలతో మేళతాళాలతో బాణాసంచా పేల్చుకుంటూ గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమం పూర్వం నుండి తరతరాల నుంచి వచ్చే ఆచారము ప్రతి సంవత్సరం సంక్రాంతి సందర్భంగా అమ్మవారి గ్రామం ఉత్సవం నరసన్నపల్లి గ్రామంలో జరుగుచున్నది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామస్తులు అందరు కూడా పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ మెగా క్రికెట్ టోర్నమెంట్లో విజేతలకు బహుమతులు

**అందజేసిన బద్వేల్ మున్సిపల్ కమిషనర్ వాకమల్ల నర్సింహారెడ్డి**

బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి(శుభోదయం న్యూస్):



బద్వేల్ పట్టణంలో స్థానిక రెడ్డయ్య మఠం వీధి క్రికెట్ గ్రౌండ్ లో ఆర్గనైజర్స్ ఊరుబిండి జీవన్ రెడ్డి, లక్కినేని చిన్న బాబి, కోడి కాళ్ళ శివ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా సూపర్ సిక్స్ మెగా క్రికెట్ టోర్నమెంట్ ను ఈనెల 12వ తేదీ నుండి ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా ప్రతి ఒక్కరికి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, ప్రతి సూపర్ సిక్స్ కు ప్రత్యేక బహుమతులు ఫైనల్ విజేతలు అయిన బద్వేల్ దీపక్ డ్రైవింగ్ స్కూల్ వారికి ప్రథమ బహుమతి 20116 రూ ఛాంపియన్షిప్ కప్, ద్వితీయ బహుమతి ఊరుబిండి జీవన్ రెడ్డి టీం కు 10116రూ ఛాంపియన్షిప్ కప్ అనుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి సంబరాలలో భాగంగా యువత ఇటువంటి ఆటలను నిర్వహించడం సంతోషకరమని అన్నారు. యువత క్రీడల పట్ల ఆసక్తి చూపాలని అన్నారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్స్ జీవన్ రెడ్డి లక్కినేని చిన్న బాబి శివ, క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొన్న సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది..

## పంపాన ఆనంద్ ఆద్వర్యంలో కంచు బోయిన ప్రభావతి

**జ్ఞాపకార్థం నిరుపేదలకు వృద్ధులకు అన్నదానం పండ్లు వితరణ**

విశాఖ జిల్లా ప్రతినిధి - రవికుమార్(శుభోదయం న్యూస్):



శ్రీకాకుళం జిల్లా సోంపేట నివాస్తులు,కంచు బోయిన వంశస్తులు, స్వర్గీయ కంచు బోయిన ప్రభావతి జ్ఞాపకార్థం,వారి కుమారుడు కంచు బోయిన సాయి కుమార్, విశాఖపట్నం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ షెల్టర్ లో నిరుపేదలకు, వృద్దులకు అన్నదానం, పండ్లు, వితరణ సమాజ సేవకుడు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ లైఫ్ మెంబర్ పంపాన ఆనంద్ ఆద్వర్యంలో, విశాఖ రెడ్ క్రాస్ సొసైటీ నిరాశ్రాయుల వసతి నందు నిరుపేదలకు వృద్ధులకు, అన్నదానం పండ్లు,అందజేయడంమైనది.ఈ కార్యక్రమం లో రెడ్ క్రాస్ సొసైటీ నిర్వాహకులు మురళి మిత్రుడు పోలరాజు పాల్గొన్నారు.

## కమిటీలో అందరికీ భాగస్వామ్యం కల్పించాలి దళిత సంఘాలు

గుంతకల్లు, ప్రతినిధి పల్లె రామాంజనేయులు(శుభోదయం న్యూస్):



బాబాసాహెబ్ అంబేద్కర్ కంచు విగ్రహ ఏర్పాటు విషయంలో మాలలకు మాదిగలకు ఎస్టీలకు సంచార జాతులకు స్త్రీలకు సమాన భాగస్వామి కల్పించాలని దళిత సంఘాలు మున్సిపల్ చైర్మన్ కు విన్నవించారు శనివారం చైర్మన్ కార్యాలయంలో సంబంధించి వినతిపత్రాన్ని అందజేశారు రామలింగ మాట్లాడుతూ కమిటీలో దళిత ప్రజా సంఘాల నుండి ఈ ఒక్కరి పేరు కూడా శిలాఫలకంపై ముద్రించమని ఆయన దళిత సంఘాలకు తెలియజేశారు కేవలం ప్రోటోకాల్ ప్రకారం మంత్రి కలెక్టర్ మున్సిపల్ చైర్మన్ మున్సిపల్ కమిషనర్ వంటి వారి పేర్లు మాత్రమే ఉంటాయని ఆయన పేర్కొన్నారు దళిత ప్రజా సంఘాలు చెందిన నాయకులు ఎవరు కూడా అంబేద్కర్ విగ్రహం పేరుతో చందాలు వసూలు చేయరాదని ఆయన చెప్పారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి పుష్పాంజలి జిల్లా కార్యదర్శి నాగవేణి దళిత సంఘం నాయకులు చంద్రశేఖర్ మల్లికార్జున జగరయ్య పురుషోత్తవంశీకృష్ణ రామాంజనేయులు పాల్గొన్నారు

## గుంటూరు జిల్లా ఎస్పీ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన గుంటూరు నగర నూతన మున్సిపల్ కమిషనర్ గారు

**గుంటూరు జిల్లా(శుభోదయం న్యూస్):**

గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో గౌరవ జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందల్ ఐపీఎస్ గారిని గుంటూరు నగర నూతన మున్సిపల్ కమిషనర్ శ్రీ కే. మయూర్ అశోక్ ఐఏఎస్ గారు మర్యాదపూర్వకంగా కలసి, మొక్కను అందజేశారు. గుంటూరు నగర నూతన మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గౌరవ ఎస్పీ గారు శ్రీ కే. మయూర్ అశోక్ ఐఏఎస్ గారిని ఆత్మీయ ఆలింగనం చేసుకుని, శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు ఉత్తమమైన, నాణ్యమైన సేవలు అందించేందుకు జిల్లా పోలీస్ శాఖ తరపున ఎల్లప్పుడూ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా ఎస్పీ గారు తెలిపారు. శ్రీ కే. మయూర్ అశోక్ ఐఏఎస్ గారు 2018 బ్యాచ్‌కు చెందిన అధికారి. గతంలో విజయనగరం మరియు విశాఖపట్నం జిల్లాల్లో జాయింట్ కలెక్టర్‌గా విధులు నిర్వహించి, అనంతరం గుంటూరు నగర మున్సిపల్ కమిషనర్‌గా బదిలీపై నియమితులయ్యారు.



# శ్రీరంగపట్నం సంక్రాంతి సంబరాలు కార్యక్రమంలో పాల్గొన్న కంబాల









**సంక్రాంతి సంబరాలకు 2 లక్షలు రూపాయలు విరాళం**

**గోకవరం, మండల రిపోర్టర్ - శివప్రసాద్ (శుభోదయం న్యూస్):**

కోరుకొండ మండలం శ్రీరంగపట్నం గ్రామంలో సంక్రాంతి పురస్కరించుకొని, రామాలయం కమిటీ, గౌరీ ఉత్సవ కమిటీ, 4వ తేదీ సంఘం మరియు గ్యాంగ్ స్టార్స్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన సంక్రాంతి సంబరాలు కార్యక్రమానికి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. తొలిత ఆయనకు గ్రామస్తులు, యువత, మహిళలు తీన్మార్ డప్పులతో, బానసంచ కాల్పులతో ఘన స్వాగతం పనికి, పూలమాలలతో సత్కరించారు. మోదకొండమ్మ అలయంలో అమ్మవారిని దర్శించుకుని, పూజలు నిర్వహించారు. సంక్రాంతి సంబరాలు సందర్భంగా నిర్వహించిన క్రీడా, ఆటల పోటీల్లో గెలిపొందిన విజేతలకు బహుమతులను కంబాల శ్రీనివాసరావు పంపిణీ చేసారు. ఈ సంక్రాంతి సంబరాలు, క్రీడా పోటీలకు కమిటీ యువతకు 2 లక్షల రూపాయలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతిభ ఉన్న క్రీడాకారులు, యువత, అభివృద్ధికి తాను ఎప్పుడు తోడ్పాటు అందిస్తానని అన్నారు. మనందరం కూడా ధర్మం వైపు నడవాలని పిలుపునిచ్చారు. శ్రీరంగపట్నం గ్రామ ప్రజలకు తాను ఎప్పుడు అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కమిటీ సభ్యులు, గ్రామస్తులు, యువత తదితరులు పాల్గొన్నారు...

# జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్‌ను కలసిన టిడిపి జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ

**ఆదోని పాత బ్రిడ్జి సమస్యలపై ఎంపీ నాగరాజు దృష్టికి తీసుకెళ్లిన కృష్ణమ్మ**

**ఆదోని డివిజన్ ఇంచార్జ్ - వెంకటేష్ (శుభోదయం):**

కర్నూలు జిల్లా ఎస్పీ (డీఐజీ) విక్రాంత్ పాటిల్‌ను శనివారం తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో శాంతిభద్రతలు, ప్రజా సమస్యలపై ఎస్పీతో చర్చించారు. అనంతరం జిల్లా సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కర్నూలు పార్లమెంట్ సభ్యుడు బస్తిపాటి నాగరాజును కలిసి వినతిపత్రం అందజేశారు. ఆదోని పట్టణంలో ప్రధాన రవాణా మార్గంగా ఉన్న పాత బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకుని ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన విషయాన్ని ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. రోజూ వేలాది మంది పాదచారులు, విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, వాహనాలు ఈ బ్రిడ్జిపై ప్రయాణిస్తున్నాయని, చిన్నపాటి వర్షానికే గోతులు, ఇనుప రాడ్లు బయటపడుతూ



ప్రమాదకర పరిస్థితులు ఏర్పడుతున్నాయని వివరించారు. ఇప్పటికే పలుమార్లు ప్రమాదాలు జరిగినప్పటికీ శాశ్వత పరిష్కారం లేకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే బ్రిడ్జిపై స్ట్రక్చరల్ ఆడిట్ నిర్వహించి, తాత్కాలిక మరమ్మతులు కాకుండా శాశ్వత పరిష్కారంగా కొత్త బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఎంపీ నాగరాజు సమస్య తీవ్రతను గుర్తించి కేంద్ర స్థాయిలో నిధులు తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తామని, సంబంధిత అధికారుల తో చర్చించి త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనరల్ సెక్రెటరీ నాగరాజ్ యాదవ్, డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వర్ యాదవ్,



గుడిసె రామకృష్ణ, నాగరాజు, రామకృష్ణ, మాజీ సర్పంచ్ కపటి మాధవ్, కల్లుబావి మల్లికార్జున, విజయ్ పాల్గొన్నారు.

# ఆదోనిలో కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యం

**త్వరలో నియోజకవర్గ ఇంచార్జీల నియామకం**
**కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు క్రాంతినాయుడు**

**ఆదోని డివిజన్ ఇంచార్జి వెంకటేష్(శుభోదయం న్యూస్):**



నూతనంగా ఎన్నికైన కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోయ క్రాంతినాయుడు ఆదోని డివిజన్ నియోజకవర్గాల పర్యటన శనివారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆదోని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు, ఆదోని మున్సిపల్ మాజీ కౌన్సిలర్ దిలీప్ దోక ఆధ్వర్యంలో రోడ్డు భవనాల అతిథి గృహంలో పార్టీ కార్యకర్తల పరిచయ వేదిక సమావేశం నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు వై. సాయినాథ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తల పరిచయ కార్యక్రమం జరిగింది. అనంతరం కార్యకర్తల అభిప్రాయ సేకరణ జరిపి, పార్టీ బలోపేతానికి భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు క్రాంతినాయుడు మాట్లాడుతూ, త్వరలోనే నియోజకవర్గ ఇంచార్జీలను నియమిస్తామని వెల్లడించారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేయాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. ప్రతి నెలా నియోజకవర్గ స్థాయిలో కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తూ, స్థానిక సమస్యలపై పోరాటం చేస్తానని, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.ఆదోని జిల్లా సాధనకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ అంశంపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని కలుస్తామని చెప్పారు. ఈ నెల 21న కర్నూలులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కళావెంకట్రావు భవనంలో జరగనున్న జిల్లా అధ్యక్షుడి పదవి బాధ్యత స్వీకరణ కార్యక్రమానికి అందరూ హాజరుకావాలని ఆయన ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి రావు, రాష్ట్ర మైనారిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ నూర్ అహ్మద్, ఆదోని యువజన అధ్యక్షుడు దేవిశెట్టి వీరేష్, జాతీయ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకుడు శ్రీనిత్ రాయల్‌తో పాటు పార్టీ సీనియర్ నాయకులు రామకృష్ణ రెడ్డి, దేవిశెట్టి ప్రకాష్, ఆదోని మండల అధ్యక్షుడు మోహన్ రెడ్డి, మాణిక్యరాజు, రామన్న యాదవ్, జయరాం, నిసార్ అహ్మద్, ఫరూక్ అహ్మద్, రఫిక్ అహ్మద్, ఏజాజ్ భాష, తాయన్న, అయ్యప్ప, హనుమంతు, కాడిబోడి ఫరూక్, మద్దిలేటి, డాకప్ప తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**అనకాపల్లి జిల్లా , ప్రతినిధి, కిల్లి నాగరాజు(శుభోదయం న్యూస్):**



మండలం రావికమతం గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 20062007 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ కలయిక సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఎన్నేళ్ల విరామం తర్వాత మళ్లీ కలుసుకున్న పాత మిత్రులు తమ విద్యార్థి జీవితంలోని మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. పాఠశాల రోజులలో గడిపిన అనుభవాలు, ఆటపాటలు, పరీక్షల ఒత్తిళ్లు, గురువుల స్నేహపూర్వక బోధనలు వంటి అనేక సందర్భాలను ఒకరితో ఒకరు పంచుకున్నారు. తమ జీవితాలకు సరైన దిశను చూపిన గురువుల సేవలను స్మరించుకుంటూ కృతజ్ఞతలు తెలియజేశారు. గురువులు అందించిన విద్య, విలువలే నేటి స్థితికి కారణమని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల మధ్య స్నేహబంధాలను మరింత బలోపేతం చేసుకోవడంతో పాటు, భవిష్యత్తులో కూడా ఇలాంటి సమావేశాలు నిర్వహిస్తూ పరస్పర సహకారం కొనసాగించాలని నిర్ణయించారు. ఈ ఆత్మీయ కలయిక సమావేశం స్నేహం, అనుబంధాలకు ప్రతీకగా ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

## 75 వ వసంతంలోకి కొత్తకండ్రిగ గ్రామం సంబరాలు జరుపుకున్న గ్రామస్తులు

**శ్రీకాళహస్తి,రిపోర్టర్ బాబు(శుభోదయం న్యూస్):**



మండలంలో చిట్టత్తూరు పంచాయతీలో ఉన్న కొత్తకండిగ గ్రామం 75 వ వసంతంలోకి వచ్చిన సందర్భంగా గ్రామస్తులందరూ కలిసి సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ వివిధ దేశాలలో, రాష్ట్రాలలో,ఉద్యోగాలు చేస్తూ విభిన్న రకాలైన పదవులు అలంకరించినటు వంటి గ్రామస్తులు అందరూ సంక్రాంతికి విచ్చేసి అత్యంత వైభవంగా కొత్త కండ్రిగ గ్రామంలో ఈ సంక్రాంతి సంబరాలు జరుపుకోవడం మరియు కొత్త కండ్రిగ గ్రామం 75వ వసంతంలోకి రావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. మహిళలందరూ కలిసి సాంప్రదాయ దృస్తులు ధరించి సంస్కృతి ఉట్టిపడేలా వీధులలో రంగోలిలు వేసి ఆనందంగా సంక్రాంతి వేడుకలు జరుపుకున్నారు.

## జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవ వేడుకల్లో భాగంగా లాలాచెరువు ట్రాఫిక్ జంక్షన్ లో

**రాజమహేంద్రవరం జిల్లా, ప్రతినిధి రాజేశ్వరరావు(శుభోదయం న్యూస్):**




జాతీయ రహదారి భద్రతా మాసోత్సవం (ఎన్.ఆర్.ఎస్.ఎం )-2026 కార్యక్రమంలో భాగంగా రాజమహేంద్రవరంలోని లాలాచెరువు ట్రాఫిక్ జంక్షన్ వద్దనున్న సుమారు 200 ఆటో రిక్షాలపై ఈరోజు రహదారి భద్రతా అవగాహన పోస్టర్లను అతికించి, రహదారి భద్రతా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రవాణా అధికారులు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు సి. హెచ్. సంపత్ కుమార్, ఎమ్. రవి కుమార్, జి. రామ్ నారాయణ, మరియు అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు జి. ప్రణీత్ కుమార్, జి. రాధిక దేవి, పి.వి.వి.డి.సాయి కుమార్ పలువురు పాల్గొన్నారు.

## జయ జయహే క్యాలెండర్ ను ఆవిష్కరించిన పలువురు ప్రముఖులు

**శ్రీకాళహస్తి,రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్):**



శ్రీకాళహస్తి పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ బీ.సీ విభాగం రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి డాక్టర్ ఉమేష్ రావు, వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్.రవి,తంగేళ్లపాలెం సింగిల్ విండో చైర్మన్ భాస్కర్ ముదిరాజ్, సీ.ఈ.వో చిరంజీవిరెడ్డి టిడిపి స్టేట్ మీడియా కన్వీనర్ కె.వి.ప్రతాప్ రెడ్డి తదితర ప్రముఖులు నాయకులు జయ జయహే దినపత్రిక క్యాలెండర్, డైరీను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛమైన రేపటి కోసం అంటూ ప్రజల మధ్యకు వచ్చిన ఈ దినపత్రిక అనతి కాలంలోనే అందరి మన్ననలు పొంది అద్భుతమైన కథనాలు రాస్తూ, ప్రజలకు, ప్రభుత్వానికి వారదిలా ఉంటూ పలు సమస్యలను అధికారులు దృష్టికి, నాయకులు దృష్టికి తీసుకెళ్లి ఆ సమస్యలు పరిష్కరించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నటువంటి ఈ జయ జయహే దినపత్రిక అని యాజమాన్యానికి, సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంకా ముందు ముందు బాగా అభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు.

# ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా రాయదుర్గంలో మెగా రక్తదాన శిబిరం

## విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కాలవ విజ్ఞప్తి.

రాయదుర్గంఎనియోజకవర్గం,
రిపోర్టర్ - బసవరాజు శాస్త్రి(శుభోదయం న్యూస్):



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఈనెల 18వ తేదీ ఆదివారం రాయదుర్గం పట్టణం బళ్లారి రోడ్డులోని సీతారామాంజనేయ కళ్యాణ మండపంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలియజేశారు. రాయదుర్గం పట్టణంలోని సీతారామాంజనేయ కళ్యాణమండపంలో శనివారం రక్తదాన శిబిరం కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.పార్టీలకు, కులాలకు, మతాలకు, రాజకీయాలకు అతీతంగా అందరూ వచ్చి రక్తదానం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభమయ్యే రక్తదాన శిబిరంలో రక్తదాతలకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించామని వివరించారు.రక్తదానం మహాదానమనీ, ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని రక్తదానం ద్వారా మీరు రక్షించిన వారు అవుతారన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం విశేష కృషిచేసిన మహోన్నత వ్యక్తికి మనమిచ్చే ఘనమైన నివాళిలో అందరూ పాల్గొనాలన్నారు. యువతి, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పేరుపేరునా విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ కు చెందిన ఎన్టీఆర్ ట్రస్ట్, బళ్ళారి విమ్స్ ఆసుపత్రి సహకారంతో ఈ శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు.చికిత్స కోసం మన నియోజకవర్గం నుంచి ఎక్కువ మంది బళ్లారి ఆసుపత్రికి వెళు తుంటారన్నారు.కావునా మనంచేసే రక్తదానం మన నియోజకవర్గ ప్రజలకే ఎక్కువగా ఉపయోగపడుతుందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి,మండల కన్వీనర్ కురుబ హనుమంతు మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత రెడ్డి, అధికార ప్రతినిధి పసుపులేటి నాగరాజు, బుదురు తిప్పేస్వమి, అగ్రహారం కిరణ్ ,ఇనాయత్, వై.వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ కళకు వేదికగా రాజాం ముగ్గుల పోటీలు

అనకాపల్లి జిల్లా, ప్రతినిధి కిల్లి నాగరాజు(శుభోదయం న్యూస్):

బుచ్చయ్యపేట మండలం రాజాం గ్రామంలో



సీతారాములవారి తీర్థ మహోత్సవాన్ని పురస్కరించుకుని ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. గత 90 సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయ కార్యక్రమం గ్రామానికి ప్రత్యేక గుర్తింపుగా నిలుస్తోంది. ఈ పోటీల్లో గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగురంగుల ముగ్గులతో తమ కళాత్మక ప్రతిభను ప్రదర్శించారు. గ్రామ వీధులు పండుగ వాతావరణంతో కళకళలాడాయి. ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు కోట చిరంజీవి, కారిశెట్టి మోహన్ రావు (అమరావతి దాబా) ఆర్థిక సహాయంతో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మరిశా శ్రావణ్ పాల్గొని, గ్రామీణ సాంప్రదాయాలు, కళలను పరిరక్షించుకోవడం అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ఉత్సవ కమిటీ సభ్యులు సమన్వయంతో నిర్వహించగా, గ్రామ పెద్దలు, యువకులు కార్యక్రమ విజయానికి సహకరించారు. ముగ్గుల పోటీలు గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తూ, తీర్థ మహోత్సవానికి మరింత శోభను చేకూర్చాయి.

## నేడు ఘనంగా ఎన్.టి రామారావు 30వ వర్ధంతి వేడుకలు

బద్వేల్ నియోజకవర్గం,
రిపోర్టర్ శివారెడ్డి(శుభోదయం న్యూస్ ):



మాజీ ముఖ్యమంత్రి పద్మశ్రీ నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి సందర్భంగా,మండల కేంద్రంలోని కాకతీయ కమ్మవారి అన్నదాన సత్రం నందు ఉన్న ఎన్టీ రామారావు విగ్రహం వద్ద ఘనంగా వర్ధంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు కమ్మవారి అన్నదాన సత్రం పాలకవర్గం తెలియజేశారు.ఈ సందర్భంగా సత్రం ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి పాపారావు మాట్లాడుతూ సినీ లోకానికి,అలాగే ఆంధ్ర రాష్ట్రమే కాకుండా ప్రపంచ నలుమూలల మన తెలుగువారి ఖ్యాతిని చాటి చెప్పిన మహనీయుడు డాక్టర్ నందమూరి తారక రామారావు అన్నారు.దేశంలోనే ఎన్టీఆర్ అంటే తిరుగులేని అభిమానాన్ని సంపాదించుకున్న వ్యక్తి ఎన్టీ రామారావు అని తెలియజేశారు.ఈ సందర్భంగా నేడు ఎన్టీ రామారావు విగ్రహం వద్ద ఘనంగా నివాళులు అర్పించి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు.

# దళిత యువకుడి హత్యపై వై.యస్.ఆర్ సీపీ ఆగ్రహం

రాజమహేంద్రవరం జిల్లా,
ప్రతినిధి రాజేశ్వరరావు(శుభోదయం న్యూస్):

స్థానిక గోకవరం బస్టాండ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం ప్రభుత్వ వైఖరిని ఎండగట్టిన చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ.పల్నాడు జిల్లా పిన్నెల్లిలో దళిత యువకుడు మండా సాల్మన్‌ను పాశవికంగా హత్య చేయడాన్ని నిరసిస్తూ శనివారం నగరంలోని అంబేద్కర్ జంక్షన్ వద్ద వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సాలి వేణు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమానికి పార్టీ జిల్లా అధ్యక్షుడు,మాజీ మంత్రివర్యులు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ నాయకత్వం వహించారు... ముఖ్య నాయకులుగా మాజీ ఎంపీ మార్గాని భరత్,జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణు గోపాల్, మాజీ శాసన సభ్యులు తలారి వెంకట్రావు,మాజీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మేడపాటి షర్మిళ రెడ్డి హరయ్యారు.ఈ సందర్భంగా వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వ హయాంలో దళితులకు రక్షణ కరువైందని మండి పడ్డారు. సాల్మన్ హత్య అత్యంత దారుణమని, రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని విమర్శించారు. బాధితుడి కుటుంబానికి తక్షణమే న్యాయం చేయాలని, నిందితులను



కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు దళితులపై జరుగుతున్న దాడులపై పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు నక్కా రాజబాబు,నక్కా నగేష్,నాయకులు దాసి వెంకట్రావు,రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి అంగాధ సత్య ప్రియ, చీకురుమిల్లి చిన్నా మోర్తా పావన మూర్తి పెనుమాక సునీల్,మద్ద దుర్గారావు కోల్లి వెంకటరత్నం, కాటం రజినీకాంత్,పరిమళ నాని సుందరపల్లి అనిల్,ముత్యాల జాన్,నక్కా ధనరాజ్ దేవమాత పల్లెటి చిన్నా,తగరం సోము,కస్సే రాజేష్,తిరగడి దుర్గారావు, తదితరులు పాల్గొని ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు. దళితుల హక్కులను కాలరాస్తున్నారని, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రభుత్వం విఫలమైందని వారు ఆరోపించారు..

## మందా సాల్మన్ హత్యకు నిరసనగా వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ ఆందోళన

అనకాపల్లి జిల్లా,
ప్రతినిధి నాగరాజు కిల్లి (శుభోదయం న్యూస్):



దళితుడైన మందా సాల్మన్‌ను కూటమి ప్రభుత్వం అత్యంత క్రూరంగా హత్య చేయడాన్ని నిరసిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లాలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు టీఆర్ సుధాకర్ బాబు పిలుపుతో ఈ కార్యక్రమం జరిగింది. అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షులు గుడివాడ అమర్‌నాథ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసనలో జిల్లా వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పాలిశెట్టి సురేష్ రాజ్, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఐడి బాబు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అమర్‌నాథ్, రాష్ట్రంలో దళిత వైసీపీ కార్యకర్తపై జరిగిన హత్యను తీవ్రంగా ఖండించారు. దోషులను తక్షణమే శిక్షించి కూటమి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. కూటమి పాలనలో దళితులపై దాడులు, అణచివేతలు పెరిగాయని ఆరోపించారు. ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతమైతే వైఎస్సార్‌సీపీ సహించదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సందర్భంగా పాలిశెట్టి సురేష్ రాజ్, ఐడి బాబు మీడియాతో మాట్లాడుతూ బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. వారు చేసిన ప్రధాన డిమాండ్లు: మందా సాల్మన్ కుటుంబానికి రూ.1 కోటి ఆర్థిక సహాయం అందించాలి, ఒక ఎకరం భూమిని కేటాయించాలి, ఈ ఘటనకు బాధ్యులైన స్థానిక సీఐ, ఎస్ఐలపై ఎస్సీ-ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలి, దళితులపై దాడులకు కారణమైన హోంమంత్రి తక్షణమే రాజీనామా చేయాలి. ప్రభుత్వం స్పందించకపోతే రానున్న రోజుల్లో దళిత సంఘాలు, మేధావులతో కలిసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. దళితులపై జరుగుతున్న దాడులు, హత్యలపై జాతీయ ఎస్సీ-ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేసి న్యాయం జరిగే వరకూ పోరాడతామని స్పష్టం చేశారు.

## కూటాగుండ్ల రహిమాన్ కుమార్తె వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి

పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్
(శుభోదయం న్యూస్):



అనిల్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన కీర్తిశేషులు షేక్ బాలేరహంతూ సాహెబ్ కుమారుడు రహిమాన్ కుమార్తె షేక్ సిమ్రాన్ & అనీష్ పెళ్లి రెసెప్షన్ కార్యక్రమం లో పాల్గొని పెళ్లికూతురు సిమ్రాన్ పెళ్లి కుమారుడు అనీష్ లను ఆశీర్వదించిన ప్రకాశం జిల్లా టీడీపీ అధ్యక్షులు కనిగిరి శాసన సభ్యులు ముక్కు ఉగ్రనరసింహ రెడ్డి గారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న పామూరు టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు బొల్లా నరసింహరావు,కనిగిరి ఏ ఎమ్ సి వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు పామూరు సింగిల్ విండో అధ్యక్షులు ఉప్పలపాటి హరిబాబు,మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి హజిగౌస్, శంసుర్, పెళ్లికుమారుడి తండ్రి ఆరీఫ్ ముల్ల,గౌస్ బాషా,ఆర్, ఆర్ రఫీ,5వ ఎంపీటీసీ డాక్టర్ షేక్. నాయబ్ రసూల్, మోబినా మౌలాలి, కావేరి రసూల్.కోడిగుంపల నాయబ్ రసూల్,పత్తు మస్తాన్,చిన్న హోజమలాన్, మరియు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## "పఠాన్ ఫరీద్" కు పితృ వియోగం


శ్రీకాళహస్తి,రిపోర్టర్ బాబు(శుభోదయం న్యూస్):



శ్రీకాళహస్తి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు పఠాన్ ఫరీద్ తండ్రి "పఠాన్ కాలేషా" శనివారం శ్రీకాళ హస్తి ఏరియా ఆసుపత్రిలో మృతి చెందారు. గత కొద్ది నెలలుగా అనా రోగ్యంతో బాధపడుతూ తిరుపతిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వచ్చారు. ఈ నేపథ్యంలో ఆరోగ్యం పూర్తి గా క్షీణించడంతో పరిస్థితి విషమంగా ఉండడం అక్కడ వైద్యలు ఇంటికి తీసుకుని వెళ్ళమని చెప్పారు. వైద్యులు సూచనలు మేరకు రెండు రోజులు కిందట శ్రీకాళహస్తి పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో చేర్పించారు. ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. శుక్రవారం శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఏరియా ఆసుపత్రి కి వెళ్లి పఠాన్ కాలేషా ను పరామర్శించడం కూడా జరిగింది.ఆయన మృతి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి తీరం లోటని పలువురు విషాదం వ్యక్తం చేశారు.


## రిషికేశ్ ను ఘనంగా సన్మానించిన జయన్న

గుంతకల్లు, ప్రతినిధి పల్లె రామాంజనేయులు
(శుభోదయం న్యూస్):



ఏపీ ఎన్జీవో జిల్లా జాయింట్ సెక్రెటరీ ఋషికేశ్ ను శనివారం యువశక్తి కంప్యూటర్స్ శిక్షణ సంస్థ డైరెక్టర్ జయన్న ఘనంగా సన్మానించారు కాగా జిల్లా సెక్రెటరీగా రిషికేష్ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా అనంతపురం లోని డిఐజి స్టాంప్స్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఆయనకు అభినందన తెలిపి ఆయన ఘనంగా సన్మానించాడు సందర్భంగా ఆయన మరింత ఉన్నత పదవులు సాధించాలని ఆకాంక్షించారుద

# కొడాలి నాని కి ఘన స్వాగతం పలికిన బుల్లెట్ జైశ్యామ్ రాయల్





శ్రీకాళహస్తి,రిపోర్టర్ బాబు(శుభోదయం న్యూస్);

శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని శనివారం మాజీ మంత్రి, గుడివాడ మాజీ ఎమ్మెల్యే కొడాలి నాని ఇచ్చేశారు. ముందుగా వారికి రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి బుల్లెట్ జయశ్యం రాయల్,మాజీ బోర్డు మెంబర్ మున్నా రాయల్ దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికి ప్రత్యేక దర్శన అనంతరం వేద పండితులచే ఆశీర్వచనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో అమ్మపాలెం మహదేవ, యుగంధర్,యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.






# ప్రేమలో 'రుక్మిణి వసంత్'.. అతను ఎవరో తెలుసా? ట్రెండింగ్‌లో ఫోటో

కన్నడ బ్యూటీ రుక్మిణి వసంత్ ప్రేమలో ఉన్నట్లు సోషల్‌మీడియాలో వైరల్ అవుతుంది. ఈమేరకు పలు వెబ్‌సైట్లు కూడా నిజమేనంటూ పలు ఫోటోలను షేర్ చేస్తున్నాయి. అయితే, ఇందులో ఎంతమాత్రం నిజమనేది తెలియాలంటే ఈ బ్యూటీ వివరణ ఇస్తే తేలుతుంది. నెట్టింట ఇలాంటి వార్తలు సహజంగానే కనిపిస్తూ ఉంటాయి. అయితే, ఫైనల్‌గా వాటిలో కొన్ని నిజం అయిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఈ క్రమంలోనే రుక్మిణి వసంత్ లవ్ ట్రాక్ గురించి ట్రెండ్ అవుతుంది. కాంతార సినిమాతో పాన్ ఇండియా రేంజ్‌కు రుక్మిణి చేరుకుంది. దీంతో యశ్ భారీ బడ్జెట్ మూవీ టాక్సిక్‌లో కూడా ఆమె భాగమైంది. ఆపై ఎన్టీఆర్- ప్రశాంత్ నీల్ మూవీతో పాటు పలు ప్రాజెక్ట్‌లు లైన్‌లో ఉన్నాయి. ఇలాంటి సమయంలో రుక్మిణి తన ప్రాణ స్నేహితుడు సిద్ధాంత్‌తో డేటింగ్ చేస్తోందని సోషల్‌మీడియాలో వైరల్ అవుతుంది. అతనొక పాపులర్ ఫోటోగ్రాఫర్ అని కూడా ప్రచారంలో ఉంది. వారిద్దరి ఫోటోలు ఇంటర్నెట్‌లో వైరల్ అవుతున్నాయి. కానీ, ఈ అంశం గురించి వారిలో ఎవరూ స్పందించలేదు. సోషల్ మీడియాలో ధృవీకరించని ఇలాంటి పుకార్లు వైరల్ అవుతూనే ఉంటాయి. చాలా సార్లు, అవి నిజమవుతున్నాయి. కొన్నిసార్లు, అవి అబద్ధాలుగా మిగిలిపోవచ్చు కూడా.. ప్రస్తుతానికి, కొనసాగుతున్న ఈ రూమర్ నిజమో కాదో స్పష్టత లేదు.

# ఓటీటీలో 'సుదీప్' యాక్షన్ సినిమా.. తెలుగులో స్ట్రీమింగ్



కన్నడ స్టార్ హీరో 'కిచ్చా' సుదీప్ హీరోగా నటించిన యాక్షన్ థ్రిల్లర్ ఫిల్మ్ 'మార్క్'. గతేడాదిలో క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 25న ఈ మూవీ విడుదలైంది. అయితే, తాజాగా ఓటీటీ విడుదలపై అధికారికంగా ప్రకటించారు. ఇందులో ముఖ్య పాత్రల్లో నటుడు నవీన్ చంద్ర, యోగిబాబు, గురు సోమసుందరం, విక్రాంత్ తదితరులు నటించారు. క్రిస్మస్ సమయంలో తెలుగు సినిమాలు భారీ సంఖ్యలు విడుదలయ్యాయి. దీంతో ఈ మూవీకి తెలుగులో థియేటర్స్ కొరత ఏర్పడింది. దర్శకుడు విజయ్ కార్తికేయ తెరకెక్కించిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద మెప్పించింది. మార్క్ సినిమా జనవరి 23న జియోహాట్‌స్టార్ లో విడుదల కానున్నట్లు మేకర్స్ ప్రకటించారు. తెలుగుతో పాటు కన్నడ, తమిళ్, మలయాళం, హిందీలో స్ట్రీమింగ్ కానుంది. ఈ మూవీలో సుదీప్ స్క్రీన్ ప్రెజెన్స్, స్టైల్, యాక్షన్ సీక్వెన్స్‌లలో తన నటన హైలైట్ అని రివ్యూలు వచ్చాయి. యాక్షన్ సన్నివేశాలు స్టైలిష్‌గా, ఎనర్జిటిక్‌గా ఉన్నాయన్నారు. కథ చాలా బలహీనంగా ఉండటం.. ఆపై ఊహించదగిన ట్విస్టులతో కాస్త నిరాశపరిచిందని విమర్శలు వచ్చాయి. యాక్షన్ సినిమాలు ఇష్టపడేవారిని మాత్రం మ్యాక్స్ ఆకట్టుకుంటాడని చెప్పొచ్చు.

# కామెడీ స్క్రిప్టులు రావడం లేదట.. నిరాశలో శివకార్తికేయన్

తెలుగు, తమిళంతోపాటు పాన్ ఇండియా స్థాయిలో మంచి గుర్తింపు పొందిన యాక్టర్లలో టాప్‌లో ఉంటాడు కోలీవుడ్ స్టార్ యాక్టర్ శివకార్తికేయన్. ఈ టాలెంటెడ్ యాక్టర్ ఇటీవలే పరాశక్తి సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు . సుధా కొంగర డైరెక్ట్ చేసిన ఈ మూవీ ఊహించని విధంగా ఫ్లాప్ టాక్ మూటగట్టుకుంది. సినిమాలో వినోదం మిస్సయిందని ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు. శివకార్తికేయన్ ఓ విషయంలో చాలా నిరాశ చెందుతున్నట్టు చెప్పాడు. ఓ ఇంటర్వ్యూలో శివకార్తికేయన్ మాట్లాడుతూ.. ఒక్క డైరెక్టర్ కూడా కామెడీ స్క్రిప్టులతో తన దగ్గరకు రావడం లేదన్నాడు. ఈ రోజుల్లో నా దగ్గరకు కామెడీ స్క్రిప్టులు రావడం లేదు. ప్రతీ ఒక్కరూ నన్ను కామెడీ సినిమాలు ఎందుకు చేయడం లేదని అడుగుతున్నారు. కానీ ఒక్క డైరెక్టర్ కూడా సరైన కామెడీ స్క్రిప్ట్‌ను తన వద్దకు తీసుకురావడం లేదని అన్నాడు. దీనికి బడ్జెట్‌తోపాటు చాలా కారణాలు ఉంటాయి. కానీ నెక్స్ట్ సినిమా మాత్రం పక్కా ఎంటర్‌టైనర్‌గా వినోదాన్ని అందిస్తుందన్నాడు శివకార్తికేయన్. పరాశక్తి, అమరన్ నాలోని విభిన్న కోణాలను చూపించాయి. అయినప్పటికీ కామెడీ ఎంటర్‌టైనర్లను చేయడాన్ని మిస్ అవుతున్నా. దురదృష్టవశాత్తు ఎవరూ కూడా నాకు పూర్తిస్థాయి కామెడీ స్క్రిప్ట్‌ను వినిపించలేదని చెప్పుకొచ్చాడు శివకార్తికేయన్. ఓ వైపు కామెడీ కథలు రావడం లేదని చెబుతూనే.. మరోవైపు తాను అభిమానులకు కావాల్సిన వినోదాన్ని అందించేందుకు రెడీగా ఉన్నానని చెప్పకనే చెబుతున్నాడు. ఇప్పుడీ కామెంట్స్ అభిమానులు, మూవీ లవర్స్‌ను ఖుషీ చేస్తున్నాయి.



# ఓటీటీలోకి ధనుష్ 'తేరే ఇష్క్ మే'.. స్ట్రీమింగ్ ఎక్కడంటే?

కోలీవుడ్ స్టార్ ధనుష్, బాలీవుడ్ బ్యూటీ కృతి సనన్ జంటగా నటించిన మ్యూజికల్ రొమాంటిక్ డ్రామా 'తేరే ఇష్క్ మే' ఇప్పుడు డిజిటల్ స్ట్రీమింగ్‌కు సిద్ధమైంది. గత ఏడాది నవంబర్ 28న థియేటర్లలో విడుదలైన ఈ హిందీ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను సాధించింది. అయితే ఇప్పుడు ఓటీటీ ప్రియులను అలరించేందుకు వచ్చేస్తోంది. ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ ఈ సినిమా డిజిటల్ హక్కులను భారీ ధరకు సొంతం చేసుకుంది. ఈ చిత్రం ఈ నెల 23 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో హిందీతో పాటు తమిళం, తెలుగు భాషల్లో అందుబాటులోకి రాబోతుంది. గతంలో ధనుష్‌తో 'రాంఝనా', 'ఆత్రంగి రే' వంటి సూపర్ హిట్ చిత్రాలను తెరకెక్కించిన స్టార్ డైరెక్టర్ ఆనంద్ ఎల్. రాయ్ ఈ సినిమాకు దర్శకత్వం వహించారు. ఈ సినిమాలో ధనుష్ ఎయిర్‌ఫోర్స్ అధికారిగా నటించగా, ఒక సైకాలజీ స్టూడెంట్‌గా కృతి సనన్ మెప్పించారు. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ ఈ చిత్రానికి అందించిన అద్భుతమైన సంగీతం మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. సుమారు 95 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద 150 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి ధనుష్ క్రేజ్‌ను మరోసారి చాటిచెప్పింది.




# వెటకారంతో కూడిన బెస్ట్ ఫ్రెండ్ సునీల్: రవితేజ

సునీల్ కామెడీ అంటే నాకు చాలా ఇష్టం. కానీ ఈ మధ్య కామెడీ వదిలే వేరే జోనర్‌లో వెళ్లాడు. మళ్లీ భర్త మహాశయులు సినిమాతో కామెడీ వైపు వచ్చాడు. సినిమా చూసినవాళ్లు అంతా సునీల్ కామెడీ గురించి మాట్లాడుతున్నారు. దుబాయ్ శ్రీను తర్వాత బాగా ఎంజాయ్ చేసిన సినిమా ఇది.



అప్పుడప్పుడైనా సునీల్ కామెడీ సినిమాలు చేయాలని కోరుకుంటున్నా' అని అన్నారు మాస్ మహారాజా రవితేజ. ఆయన హీరోగా నటించిన తాజా చిత్రం భర్త మహాశయులకు విజ్ఞప్తి. ఈ నెల 13న విడుదలైన ఈ చిత్రానికి ప్రేక్షకుల నుంచి మంచి టాక్ లభించింది. శనివారం హైదరాబాద్‌లోని ఓ ప్రముఖ హోటల్‌లో సినిమా సక్సెస్ మీట్‌ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సునీల్‌తో తనకున్న అనుబంధాన్ని రవితేజ పంచుకున్నాడు. 'సునీల్, నేను మంచి స్నేహితులం. ఓ రకంగా చెప్పాలంటే.. వెతకారంతో కూడిన బెస్ట్ ఫ్రెండ్ నాకు. మా అమ్మ, వాళ్ల అమ్మ మంచి స్నేహితులు. వాళ్ల నుంచే మాకు వెతకారం వచ్చింది(నవ్వుతూ..) ' అన్నారు. ఇక సునీల్ కూడా రవితేజ గురించి మాట్లాడుతూ.. 'షూటింగ్ లేకున్నా సరే నేను కలిసే ఏకైక హీరో రవితేజ. చాలా మంచి వ్యక్తి. ఆయన ఎనర్జీ నెక్ట్స్ లెవల్' అన్నారు.